కర్నూలు | నంద్యాల
వార్త
27 నవంబరు, 2023 సోమవారం పేజీలు 4

## రూ.88 లక్షలతో అభివృద్ధి పనులకు భూమిపూజ..



**నంద్యాల, నవంబరు 26, ప్రభాతవార్త ప్రతినిధి:** నంద్యాల మండలం పాండురంగాపురం గ్రామంలో ఆదివారం రూ.25 లక్షలతో గ్రామ సచివాలయం, 53 లక్షలతో అంతర్గత సిసి రోడ్లు, డ్రైనేజి నిర్మాణానికి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిశోర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషాలు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. గ్రామంలో శిథిలావస్థలో ఉన్న వాటర్ ట్యాంకు ప్రాంతంలో 88 లక్షల వ్యయంతో నిర్మించనున్న వాటర్ ట్యాంకు పైపులైన్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. అలాగే పాండురంగాపురం, కానాల గ్రామం మధ్య కోటి రూపాయలతో నిర్మించనున్న రహదారి రహదారి నిరా ్మణానికి భూమి పూజ చేశారు. ఈసందర ్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల అభ్యర్థన మేరకు పాండురంగాపురం మరియు కానాల గ్రామాల మధ్య కోటి 3 లక్షల రూపాయల వ్యయంతో భూమిపూజ నిర్వహించామన్నారు. నంద్యాల, మిట్నాల, గుంతనాల లింగాల మధ్య దెబ్బతిన్న ప్యాచ్‌వర్కు పనులను 2 కోట్ల రూపాయలతో చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మారె ్కట్‌యార్డు చైర్మన్ మహేశ్వర్‌రెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ పురుశోత్తమ్‌రెడ్డి, ఏపీఎస్పీడిసిఎల్ డైరెక్టరు శశికళారెడ్డి, నంద్యాల మండల ఎంపీపీ శెట్టి ప్రభాకర్, ఎంపిటిసి లక్ష్మి, గ్రామ సర ్పంచ్ డోలావతి, వైసీపీ నాయకులు ఉమా మహేశ్వర్‌రెడ్డి, అప్పిరెడ్డి, మధుసూధన్‌రెడ్డి, పున్నారెడ్డి, సుబ్బారెడ్డి, ఎంపిడిఓ కార్యాలయ ఇఓఆర్డీ తదితరులు పాల్గొన్నారు.

---

## టిడిపి జిల్లా పెసిడెంట్ మల్లెలపె..
# డోన్ నేతలు 'ఫైర్'..!

: జిల్లా ప్రెసిడెంట్ మల్లెలపై డోన్ టిడిపి.. (కెయి వర్గం) నేతలు 'ఫైర్'
: బుగ్గనను ఢీకొనే సమర్థుడిని ఎంపిక చేయాలన్నదే మా డిమాండ్
: బిసిలకు బిసిలతో చిచ్చులు పెట్టి తమాషా చూస్తున్న ఇన్‌చార్జి
: మాట్లాడేందుకు నువ్వేంటి...నీ స్థాయేంటి అంటూ మురళీక్రిష్ణకు చురకలు
: కెయి కుటుంబానికే రూ.10కోట్లు ఇచ్చేంతవాడివా అంటూ ఫైర్



**డోన్, నవంబరు 26, ప్రభాతవార్త**

డోన్ తెలుగుదేశంపార్టీలో రగులుతున్న రెండువర్గాల పోరు ఇంకా రోజురోజుకు రాజుకుంటూనే ఉంది. మాజీ ఎంఎల్‌సి కెయి ప్రభాకర్ చేసిన విమర్శలను సద్దుమణిగించేందుకు అధిష్టానం దూతగా వచ్చిన జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్‌చేసిన ప్రకటనతో పరిస్థితి చల్లబడుతుందనుకుంటే అది కాస్త మరింత తీవ్రస్థాయికి తీసుకెళ్లింది. ఏకంగా జిల్లా అద్యక్షుడినే టార్గెట్‌గా చేస్తూ కెయి వర్గానికి చెందిన మాజీ ప్రజాప్రతినిదులైన ఎంపిపిలు, మున్సిపల్ వైస్‌ఛైర్మన్, సర్పంచ్‌లు తదితర సీనియర్ టిడిపి నేతలు ఆదివారం ప్రెస్‌మీట్‌ను నిర్వహించి జిల్లా ప్రెసిడెంట్ మల్లెలతోపాటు, ఇన్‌చార్జి దర్మారంను, మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ మురళిక్రిష్ణగౌడ్‌ను ఏకిపారేసారు. జిల్లా అద్యక్షుడి హోదాలో వచ్చిన వాడివి పార్టీ కార్యాలయంలో సమావేశం పెడతారా లేక ఒక నాయకుడి ఇంట్లో మీటింగ్ పెడతారా అంటూ సూటిగా ప్రశ్నించారు. అదికూడా కేవలం బిసిలను మాత్రమే కూర్చో బెట్టుకుని బిసిలమద్యనే చిచ్చులు పెట్టుందుకు ఇన్‌చార్జి చేస్తున్న పన్నాగానికి మల్లెల నాయకత్వం వహిస్తున్నారన్నారు. జనం ఓట్లతో చిన్న వార్డ్ మెంబర్‌లాంటి ప్రజాప్రతినిది కాలేని మాజీ మార్కెట్ ఛైర్మన్ తన స్థాయిని మరిచిపోయి....

2లో

---

"చాంద్రమానం ప్రకారం ఎనిమిదో మాసంగా భక్తులకు కొంగు బంగారంగా కార్తీకం విరాజిల్లుతున్నది.. సకల చరాచర జగత్తును వృద్ధిచేసే లక్ష్మిపతి.. లయం చేసే శంకరుడు ఏకోన్ముక్తులై జీవజాలాన్ని ఆదుకునే గొప్ప మాసం కార్తీకం.. శివకేశవులను ఏకకాలంలో కొలిస్తే ముక్తిని పొందేందుకు కార్తీకం గొప్ప వరం.. చంద్రుడు కృత్తిక నక్షత్రం సమీపాన సంచరిస్తాడు.. అందుకే దీనికి కార్తీకమాసం అనే పేరు వచ్చింది.. ఏ మాసానికి లేని విశిష్టత దీనికి ఉంటుంది.. ఈ మాసంలో చేసిన పూజలు, దాన,ధర్మాలు, దీపారాధన, పురాణ శ్రావణంతో జన్మజన్మాల పాపాలు హరిస్తాయని ప్రతీతి.. అలాంటి మాసంలో వచ్చే పండుగ కార్తీక పౌర్ణమి.. దీనినే కైశిక, వైకుంఠ పౌర్ణమి అని పిలుస్తారని పండితులు తెలుపుతున్నారు"..

**కార్తీకమాసం చరిత్ర:** ఒకసారి కార్తీక మాసం చరిత్రను పురాణాల ప్రకారం తిరిగేస్తే.. మహాశివుడి దేహంలో సగభాగం (వామభాగం) ఉండాలని పార్వతి పరమశివుడిని కోరుకుంటుంది.. అందుకు కఠిన తపస్సు చేస్తుంది.. పార్వతి తపస్సును మెచ్చిన శివుడు కరుత్తిక నక్షత్రం రోజున పర్వతాగ్రాన ఉవ్వెత్తు మంటలు సృష్టించి గిరి ప్రదక్షిణాలు చేయాలని పార్వతికి సూచిస్తాడు..ప్రదక్షిణలు పూర్తి అయ్యాక తన దేహంలో పార్వతిని నిలుపుకుని అర్థనారీశ్వరుడుగా పౌర్ణమి రోజున అవతరిస్తాడు.. అర్థనారీశ్వరుడి రూపంలో శివుడిని కొలిచిన వారికి సకల పాపాలు తొలిగి ఐదోతనం కలకాలం నిలబడుతుం దన్నది భక్తుల నమ్మకం.. కృత్తిక, పౌర్ణమి రెండు ఒకేనాడు వస్తాయి కాబట్టి కార్తీక పౌర్ణమిగా ప్రసిద్ధమైంది.. చంద్రుడు పరిపూర్ణంగా దర్శనమిచ్చే రోజు కార్తీకపౌర్ణమి.. చంద్రుడు పూర్ణంగా ఉన్న రోజు పూజలు చేస్తే సకల సంపదలు కలుగుతాయన్నది భక్తుల విశ్వాసం..

**కార్తీకపౌర్ణమి వ్రతం:** సంవత్సర కాలంలో ఉన్న ప్రతి నెలలో ఏదో ఒక వ్రతం నిర్వహించడం హిందువుల ఆనవాయితీ.. అన్నింటి కంటే కార్తీక వ్రతం ఎంతో గొప్పదని పురాణాలు చెబుతున్నాయని పండితులు వివరిస్తున్నారు.. బలి చక్రవర్తికి ఓ సందర్భంలో శరీరమంతటా మంటలు పుట్టాయట..కార్తీక మాసాన శివకేశవులను ఆరాధించి కార్తీకపౌర్ణమి వ్రతాన్ని ఆచరించాలని ప్రత్యేక పురోహితులు సూచించారట.. దీంతో బలి చక్రవర్తి ఈ వ్రతాన్ని ఆచరించిన తరువాత మంటలు పూర్తిగా తగ్గిపోయాయట.. అప్పటి నుంచే కార్తీక పౌర్ణమి వ్రతం ఆచరణలోకి వచ్చిందిన పురాణాల ప్రతీతి..

• వివరాలు 2లో



- కార్తీక పున్నమి.. సకల పాపాలకు మోక్షగామి..
- నేడు కార్తీకపౌర్ణమి పూజలు.. మార్మోగునున్న వేదమంత్రాలు..
- ముస్తాబైన శివకేశవ ఆలయాలు.. భక్తిలో మునిగిన హృదయాలు..

# పుణ్య రాసుల వామి.. కార్తీక పౌర్ణమి..!

కోసిగి, ప్రభాతవార్త :

---

## భక్తిపారవశ్యంతో కార్తిక వైభవం..!



**శ్రీశైలంప్రాజెక్టు, నవంబర్26, ప్రభాతవార్త**

శ్రీశైలం మహాపుణ్యక్షేత్రం కార్తిక భక్తిపారవశ్యంతో శ్రీశైల క్షేత్రం పులకించింది. సెలవురోజు కావడం వలన మరియు మధ్యాహ్నానానికి పౌర్ణమి గడియలు రావడంతో భక్తులు వేకువజాము నుండే అధిక సంఖ్యాలో ఆలయాన్ని సందర్శించారు. కార్తికమాసంలో ప్రభుత్వ పెలవుదినాలు, కార్తిక సోమవారాలు మరియు కార్తికపౌర్ణమి రోజులలో భక్తులు అదిక సంఖ్యలో క్షేత్రాన్ని చేరుకోవడం జరుగుతుంది. భక్తులందరు సంతృప్తికరంగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకునేందుకు వీలుగా దర్శనం ఏర్పాట్లు చేయడం



జరిగింది. ఎక్కడ చూసిన ఓంకార నాదంతో అద్యాత్మికత ఉట్టిపడుతుంది. క్షేత్రంకు నలువైపుల భక్తజనసందోహంతో కిక్కిరిసిపోయింది. శ్రీస్వామిఅమ్మవార్ల దర్శన బాగ్యం కోరకు బక్తులు పెద్ద ఎత్తున శ్రీశైలంకు తరలివచ్చారు. భక్తులు వేకుజామున నే పాతళ గంగమ్మ వద్ద పుణ్యస్నానాలు అచరించి మ్రొక్కులు తీర్చుకుంటూ ఆలయ గంగందర మండపం వద్ద కార్తిక దీపాలని వెలిగిస్తూ భక్తి శ్రద్దలతో తమను చల్లాగా చూడు స్వామి అంటూ మల్లన్న స్వామిని మనసార వేడుకుంటున్నారు. క్షేత్రంలో ఎక్కడ చూసిన భక్తి పారవశ్యంతో మురిసిపోతున్నారు.

**దర్శనం ఏర్పాట్లు:** కార్తికమాసంలో ప్రభుత్వ సెలవుదినాలు, కార్తిక సోమవారాలు మరియు కార్తికపౌర్ణమి రోజులలో భక్తులు అధిక సంఖ్యాలో క్షేత్రానికి చేరుకోవడం జరిగింది. భక్తులందరు సంతృప్తికరంగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకునేందుకు వీలుగా దర్శన ఏర్పాట్లు చేయడం జరిగింది.

**సిబ్బందికి ప్రత్యేక విధులు:** భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆయా సదుపాయాలను

2లో

---

## కార్పోరేట్ కాలేజీలో..
# బూతు వీడియోల రచ్చ..!

- కాలేజీ విద్యార్థినిలతో సీఈఓ అసభ్యకర వీడియోలు..?
- వీడియోలో ఉన్నది మాజీ ఉద్యోగి అంటున్న ఇంచార్జి
- బ్లాక్‌మెయిల్... రూ. 3లక్షల నగదు, 2 ప్లాట్లు... మళ్లీ...
- పోలీసులను ఆశ్రయించిన రసికరాజు
- బ్లాక్‌మెయిలర్‌లను కట్టడి చేసిన పోలీసులు
- వీడియోలు డిలిట్...
- తాశీల్దారు వద్ద ఆరుగురిపై బైండోవర్ కేసు
- బూతు వ్యవహారం నడపడంపై చర్యలు శూన్యం..!

కర్నూలులోని ప్రముఖ కార్పోరేట్ కళాశాలలో బూతు వీడియోలు రచ్చ జరిగింది. కళాశాల సీఈవో అమ్మాయిలతో కలిసి ఉన్న వీడియోలను తీసిన కొందరు బ్లాక్‌మెయిల్ చేశారు. బ్లాక్‌మెయిలర్స్ సంఖ్య పెరిగిపోవడంతో చివరకు పోలీసులను ఆశ్రయించాడు. పోలీసులు బ్లాక్‌మెయిలర్లను విచారించి వారి ఆట కట్టించారు. అయితే సదరు సరసాలాడిన అధికారిపై చర్యలు తీసుకోకుండా అతనికి అండగా పోలీసులు నిలిచారన్న విమర్శ వచ్చింది. అయితే సదరు వీడియోలులో ఉన్న అమ్మాయి కానీ అమ్మాయి తరపున కానీ తమకు ఎలాంటి ఫిర్యాదు లేదని అందుకే ఆ విషయాన్ని పట్టించుకోలేదని పోలీసులు చెబుతున్నారు. ఏది ఏమైనా ఒక ప్రముఖ కార్పోరేట్ కళాశాలలో వేల మంది విద్యార్థినులను మానిటర్ చేసే ఇంచార్జ్ ఇలాంటి కామ క్రీడలకు పాల్పడితే విద్యార్థుల జీవితాలు ఏమవుతాయి... అనే ఆందోళన సర్వత్రా వినిపిస్తుంది. ఈ విషయంలో సదరు బూతు వీడియోలను డిలీట్ చేయించిన పోలీసులు, వాటి ఆధారంగా కేసు నమోదు చేసి కామాంధుడికి బుద్ధి చెప్పి విద్యార్థుల జీవితాలు కాపాడాల్సి ఉంది. కానీ ఇక్కడ అలాంటి పని జరగపోవడం విమర్శలకు స్థానం కల్పిస్తోంది.

**కర్నూలు, నవంబర్ 26, ప్రభాతవార్త :** కర్నూలు నగరంలో పలు బ్రాంచ్‌లతో ఉన్న నారాయణ కళాశాల ఇంచార్జ్ లింగేశ్వర్ తాజాగా పోలీసులను ఆశ్రయించాడు. కళాశాలలోని తన ఛాంబర్ లో కెమెరాలు ఏర్పాటు చేసి... తన ఛాంబర్‌లోకి వచ్చే మహిళలకు సంబంధించిన అంశాలను కళాశాలలో పనిచేసే కొందరు వీడియోలు తీశారని ఫిర్యాదు చేశారు. వీడియోలతో తనను వారు బ్లాక్ మెయిల్ చేశారని డిఎస్పీకి ఫిర్యాదు చేశాడు. తన ఛాంబర్ లోకి మహిళలు రావడానికి వారితో తాను చనువుగా ఉండడాన్ని కళాశాలలో పనిచేసే గోపికృష్ణ, నజీర్‌లు వీడియోలు తీసి బ్లాక్ మెయిల్ చేశారని... పరువు మర్యాదలను దృష్టిలో పెట్టుకొని వారికి రూ.3 లక్షల నగదుతో పాటు రాగ మయూరి వెంచర్‌లో ఉన్న రెండు ప్లాట్లు ఇచ్చానని పేర్కొన్నారు. కాగా వారు మళ్లీ కొత్తవారితో కలిసి బ్లాక్ మెయిల్ చేస్తున్నారని... తనకు రక్షణ కల్పించాలని పోలీసులను కోరారు. ఆ మేరకు డిఎస్పి కేసు విచారణ చేయించారు. కర్నూలు తాలూకా పోలీసుల ఆధ్వర్యం లో విచారణ చేపట్టారు. బ్లాక్ మెయిలర్‌లను పిలిపించి వారు తీసిన వీడియోలను మొబైల్‌ఫోన్‌ల నుంచి సైబర్ నేర...

• వివరాలు 2లో

---

## అవుకు టన్నెల్ ప్రారంభోత్సవ పనులను పరిశీలించిన ఆర్థిక మంత్రి బుగ్గన

- సీఎం పర్యటన ఏర్పాట్ల పై సమీక్ష..



**అవుకు, నవంబర్26, ప్రభాతవార్త:** అవుకు మండలంలోని మెట్టుపల్లె గ్రామ సమీపంలో అవుకు రెండవ టనె ్నల్ ప్రారంభోత్సవానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రానున్న సందర్భంగా ఆదివారం ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్‌రెడ్డి మరియు నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డి, బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్, జిల్లా ఎస్పీ రఘు వీర్‌రెడ్డిలు సంయుక్తంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ ఏర్పాట్లల్లో లోటుపాట్లు లేకుండా అన్ని జాగ్రత్త చర ్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు తెలియజేశారు. హెలిప్యాడ్ సమీపంలో మీటింగ్ ఏర్పాటుకు అనుకూలమైన ప్రదేశాలను, టన్నెల్ ఎంట్రీ భాగాన్ని పరిశీలించారు. ఒక్కొక్క టన్నెల్ ద్వారా 10వేల క్యూసెక్కుల నీటిని అవుకు రిజర్వాయర్‌కు అక్కడి నుండి గండికోట రిజర్వాయర్‌కు తరలించే విధంగా టన్నెల్ పూర్తి చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు. రాయలసీమ ప్రాంత అభివృద్ధి కోసం స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజ శేఖర్‌రెడ్డి ఈ మహోన్నత కార్యక్రమాన్ని మొదలుపెట్టారని ఈ కార్యక్రమాన్ని ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం చేయడం ఆనందంగా ఉందని ఆయన తెలియజేశారు. సీఎం పర్యటనకు వచ్చే రోడ్ల పై వాటరింగ్ చేయాలని అన్ని పనులను త్వరగా పూర్తి చేయాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అవుకు ఎంపిపి చల్లా రాజశేఖర్‌రెడ్డి, అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, వైసీపీ ముఖ్య నాయకులు చల్లా విఘ్నేశ్వరరెడ్డి, జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి, ఆర్‌అండ్‌బీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్‌రెడ్డి, డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సునీల్‌రెడ్డి, డోన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, ఆర్డీవో వెంకటరెడ్డి, బనగానపల్లె సర్కిల్ ఇన్‌స్పెక్టర్ తిమ్మారెడ్డి, నందివర్గం ఎస్‌ఐ రామాంజనేయరెడ్డి, అవుకు మండల ఇన్‌చార్జ్ తహసీల్దార్ ప్రసాద్‌బాబు, ఎంపిడివో వెంకటేశ్వంరెడ్డి, అవుకు మండల అధికారులు, వైసీపీ నాయకులు, ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

---

## సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం

- చింతలాయపల్లెలో పర్యటించిన ఎంపి, ఎమ్మెల్యే, జడ్పీచైర్మేన్
- నాయకులకు బ్రహ్మారథం పట్టిన వైసీపీ శ్రేణులు ..



**చింతలాయపల్లె(కొలిమిగుండ్ల), నవంబరు 26, ప్రభాతవార్త :** వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకవచ్చిన గ్రామ సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందని నంద్యాల ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డి, బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పెర్కొన్నారు. ఆదివారం మండలంలోని చింతలాయపల్లె గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో బాగంగా నంద్యాల ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మేన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా వైసీపీ మండల కన్వీనర్ అంబటి గుర్విరెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు నేతలకు అడుగడుగునా బ్రహ్మారథం పట్టారు. ఈ సందర్భంగా రూ.3.50కోట్ల నిధులతో చేపట్టిన రైతు భరోసాకేంద్రం, వైఎస్అర్ హెల్త్ క్లినిక్, ఓవర్‌హెడ్ ట్యాంకు, సిసి రోడ్ల నిర్మాణాలను ఎంపి, ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించారు. ఈసందర్భంగా మహిళలు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి హారతులిచ్చి స్వాగతం పలికారు. గ్రామంలో రూ.9కోట్లకు పైగా సంక్షేమ నిధులు ప్రజల ఖాతాల్లోకి జమకావడం హర్షించదగ్గ విషయమని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పెర్కొనా ్నరు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముఖ్యమంత్రి జగనన్న పరిపాలిస్తున్నారని అన్నారు. రాష్టం ఆర్థికంగా ఇబ్బందుల్లో వున్నా, కరోనా కష్టకాలంలోనూ సంక్షేమ పథకాలు ఆపకుండా ప్రజలకు అందించిన ఏకైక ముఖ్యంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని అన్నారు. చింతలాయపల్లె అభివృద్ధికి సహకరించిన ప్రజా ప్రతినిధులకు అంబటి గుర్విరెడ్డి, అంబటి చంద్రమోహన్‌రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎంపిపి నాగవేణి, గ్రామ సర్పంచ్ లక్ష్మీనారాయణ, మాజీ ఎంపిపి జయరామక్రిష్ణ, కొప్పుల నారాయణరెడ్డి, సర్పంచ్‌లు ఎర్రగుడి కంబగిరిస్వామి, అబ్దులాపురం నారాయణరెడ్డి, నాగిశెట్టిపల్లె ఈశ్వరయ్య, వైసీపీ నాయకులు సత్యాల్‌రెడ్డి, బీగాల వెంకటసుబ్బయ్య, ఎర్రగుడి వెంకటేశ్వరరెడ్డి, ఓబులేషు, రామచంద్రుడు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

---

## నాలుగు నెలలకు బయటపడిన సంగమేశ్వర గర్భాలయం..!

- తరలి వస్తున్న భక్తులు



**కొత్తపల్లి, నవంబర్ 26, ప్రభాతవార్త:** సప్తనదుల స్నానం ఆచరించి సంగమేశ్వరుడుని దర్శనం చేసుకుంటే పాపాల నుంచి విముక్తి కలిగి మోక్షం లభించి నరకలోక ప్రవేశం తప్పుందని భక్తుతల నమ్మకం. అందువల్లే ఈ ఆలయం ఏడాదిలో కొన్ని నెలలు మాత్రమే దర్శన భాగ్యం ఉండడంతో సందర్శన కోసం భక్తులు ఎదురు చూస్తుంటారు. జూలై మాసంలో గగర్భలయంలోకి నీరు చేరాయి సుమారు నాలుగు నెలల తర్వాత క్రమేపి దర్శనం ఇచ్చుకుంటూ ఆలయం పూర్తిస్థాయిలో దర ్శనం లభించింది. అయితే ఈ ఏడాది శ్రీశైలం జలాశయం నీటిమట్టం వర్షాబావ పరిస్థితుల వలన తగ్గిపోవడంతో నాలుగు నెలల ముందే ఆలయ దర్శన భాగ్యం లభించింధి. సంగమేశ్వరం వేల సంవత్సరాల చరిత్ర కలిగి ఉన్న ఆధ్యాత్మిక ప్రాంతం ఎందరో మునులు తపస్సుకు ఆశ్రయించిన స్థలం.

**ప్రపంచంలోనే ఏడు నదులు కలిసే ఏకైక ప్రదేశం :** నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలంలోని సంగమేశ్వరంలో తుంగ, భధ్ర, క్రిష్ణ, వేణి, భీమ, మలావహారిణి, భవనాసి అనే ఏడు నదులు కలిసే అధ్బుతమైన ప్రదేశం. పురాణాల ప్రకారం ప్రజల పాప ప్రక్షాళన చేస్తూ పాపులను పునీతులుగా మారుస్తున్న గంగా నదికి కాకి రూపం వచ్చిందని ఆ రూపం పోగొట్టుకోవడానికి సమస్త తీర్థాలలో జలకమాడుతు తిరుగుతూ సంగమంలో స్నానం చేయగానే హంస రూపం వచ్చిందని కథనం. పాప నివృత్తి అయినందున ఈ ప్రదేశానికి సంగమేశ్వరం అని పేరు.

**కొన్ని నెలలే పూజలు :** ఆలయ సముదాయం ఒకప్పుడు ఒక వెలుగు వెలిగిన ఆలయం క్రమంగా శిథిలమైపోయింది. ప్రస్తుతం కనిపిస్తున్న ఆలయం సుమారు 200 సంవత్సరాల క్రితం స్తానిక ప్రజలు నిర్మించారు. సుమారు ఇరవై వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆలయంతో పాటు చుట్టూ ప్రాకారం నిర్మించినట్లుగా శిథిలాలను చూస్తే అర్థమవుతుంది. ప్రస్తుతం కనిపించే ప్రధాన ఆలయం అత్యంత సాదాసీదాగా ఉంటుంది. ముఖమండపం పూర్తిగా శిథిలమైపోగా అంతరాలయం, గర్భాలయాలు మాత్రమే దర్శనమిస్తాయి. గర్భాలయంలో సంగమేశ్వరుడు పూజలు అందుకుంటున్నారు. శివుడు వెనుక వైపున ఎడమ భాగంలో శ్రీలలితాదేవి, కుడివైపున వినాయకుడు దర్శనమిస్తారు. శ్రీశైలం ప్రాజెక్టు నీటిలో ఈ ఆలయం మునిగి పోవటం వల్ల నిత్యం పూజలు జరగవు. నాలుగు నెలలు మాత్రమే పూజలు జరిగేవి. ఈ ఏడాది త్వరగా శ్రీశైలం జలాశయ నీటిమట్టం తగ్గడంతో సంగమేశ్వరుడు జలాధివాసం నుంచి బయటపడడం వలన స్వామివారి దర్శనా భాగ్యం త్వరగా లభించింధి. ఈ ఏడాది 8 నెలు పాటు సంగమేశ్వరుని దర్శనాభాగ్యం లభించే అవకాశం ఉండడంతో ఇప్పటికే భక్తుల తాకిడి మొదలైంది.



# పుణ్య రాసుల వామి.. కార్తీక పౌర్ణమి..!

(మొదటి పేజీ తరువాయి ) :
**కార్తీకపౌర్ణమి వ్రతం:** సంవత్సర కాలంలో ఉన్న ప్రతి నెలలో ఏదో ఒక వ్రతం నిర్వహించడం హిందువుల ఆనవాయితీ.. అన్నింటి కంటే కార్తీక వ్రతం ఎంతో గొప్పదని పురాణాలు చెబుతున్నాయని పండితులు వివరిస్తున్నారు.. బలి చక్రవర్తికి ఓ సందర్భంలో శరీరమంతటా మంటలు పుట్టాయట..కార్తీక మాసాన శివకేశవులను ఆరాధించి కార్తీకపౌర్ణమి వ్రతాన్ని ఆచరించాలని ప్రత్యేక పురోహితులు సూచించారట.. దీంతో బలి చక్రవర్తి ఈ వ్రతాన్ని ఆచరించిన తరువాత మంటలు పూర్తిగా తగ్గిపోయాయట.. అప్పటి నుంచే కార్తీక పౌర్ణమి వ్రతం ఆచరణలోకి వచ్చిందిన పురాణాల ప్రతీతి..
లక్ష్మీదేవి కటాక్షం కోసమే దీపం:-
ఈ కార్తీక మాసంలో ఇంటి ముందు దీపాన్ని వెలిగిస్తే లక్ష్మీకటాక్షం కలుగుతుందన్నది నానుడి.. కార్తీకమాసం సందర్భంగా శివాలయంలో ఉసిరి కాయపైన ఒత్తులు వెలిగించి ఆవు నెయ్యి, నువ్వుల నూనె, అవిశెనూనెతో దీపాలు వెలిగిస్తే ఎంతో పుణ్యం వస్తుందని తెలుపుతున్నారు.. పౌర్ణమి రోజున అరటి దొప్పలపై లేదా ఆకు మీద దీపాన్ని వెలిగించి నదిలో వదిలితే శుభం కలుగుతుందన్నది మహిళల ప్రగాఢ నమ్మకం.. దీపానికి ఎంతో విశిష్టత ఉంది.. దీపాన్ని సాక్షాత్తు భగవంతుడి స్వరూపంగా హిందువులు భావిస్తారు.. ప్రమిదల్లో ఉంచే ఒత్తిని శరీరంగా, జ్వాలను ప్రాణంగా, నూనెను కర్మ ఫలంగా పేర్కొంటారు.. నూనె అనే కర్మఫలం ఉన్నంత వరకే ఒత్తి అనే శరీరంలో జ్వాల అనే ప్రాణం ఉంటుందన్నది దీపంలోని తత్వం అని పురాణవేత్తలు వివరిస్తున్నారు..
పౌర్ణమి నాడు 365 ఒత్తులతో దీపారాధన:-
శివనామస్మరణం చేస్తూ ఒత్తులను తయారు చేసి రోజుకు ఒకటి చొప్పున 365 ఒత్తులను చేసి కార్తీకపౌర్ణమి రోజున దీపారాధన చేస్తే పుణ్యం వస్తుందన్నది భక్తుల విశ్వాసం.. కార్తీకమాసం లోని ఏకాదశి రోజు ఉపవాసం, ద్వాదశి రోజు తులసి వివాహం, వైకుంఠ చతుర్ధశిన ఉసిరి వివాహం, ఉసిరి చెట్టు కింద దీపారాధన చేస్తారు..కార్తీకపౌర్ణమి నాడు 365 ఒత్తులతో దీపారాధన చేస్తే మహాశివుడి కటాక్షం లభిస్తుందన్నది విశ్వాసం.. పౌర్ణమి రోజు దీపారాధన చేస్తే ఏడాది పొడవునా చేసినంత పుణ్యం కలుగుతుందని నానుడి.. ఆ రోజున నది స్నానాలు ఆచరించడం ద్వారా మహా విష్ణువు కృపకు పాత్రులవుతారన్నది భక్తుల నమ్మకం..
**జ్వాలా తోరణం:** పురాణాల ప్రకారం.. రామాయణం సమయంలో సీతమ్మను వెతికేందుకు లంకాపురికి హనుమంతుడు వెళ్తాడు.. అప్పుడు రాక్షసులు హనుమంతుడిని బంధించి తోకకు నిప్పుపెడతారు. ఇందుకు ఆగ్రహించిన హనుమంతుడు లంకా దహనం చేస్తాడు.. అది కూడా కార్తీకపౌర్ణమి రోజునే జరిగిందని శాస్త్రులు తెలుతున్నారు..అందుకు గుర్తుగా పాపాలు నశించాలని, మంచి జరగాలని కోరుతూ శివాలయాల్లో జ్వాలా తోరణాలు వెలిగిస్తారు.. దీనినే కృత్తిక దీపోత్సవం అంటారు.. అలాగే శివుడు ఈ కార్తీకపౌర్ణమి రోజు త్రిపురాసురున్ని వధించిన రోజు కావడంతో దీనిని త్రిపుర పౌర్ణమి అని కూడా పిలుస్తారని పండితులు వివరిస్తున్నారు..
**నేడు కార్తీకపౌర్ణమి:** కార్తీక పౌర్ణమి ఈసారి శివుడికి ఇష్టమైన సోమవారం రోజు రావడం మరింత సంప్రదాయాన్ని సంతరించుకుంది.. కార్తీకపౌర్ణమిని పురస్కరించుకుని శివుడికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తారు. లక్షా బిల్వార్చన, మహాన్యాస రుద్రాభిషేకాలు, విష్ణువుకు తులసి అర్చనలు చేస్తారు.. అభిషేకాలు, అర్చనలు చేయించే స్తోమత లేని వారు కనీసం ఈ పూజలను చూసినా ఫలితం లభిస్తుందని పండితులు చెబుతున్నారు.. అందుకే జిల్లాలో శివకేశవుల ఆలయాలు ముస్తాబయ్యాయి..
**తెలుపు దుస్తులతో శివ పూజ:** కార్తీక మాసంలో అతి పవిత్రమైన రోజుగా భావించే కార్తీక పౌర్ణమికి శివాలయాలకు వెళ్లి పరమేశ్వరున్ని దర్శించుకుంటే సకల సంపదలు చేకూరతాయని నమ్మకం.. కార్తీక పౌర్ణమి రోజున ఉదయాన్నే లేచి పూజా మందిరాన్ని శుభ్రం చేసుకుని పసుపు కుంకుమలు పెట్టి తోరణాలు, ముగ్గులతో అలంకరించుకోవాలి.. తల స్నానం చేసి, తెలుపు దుస్తులను ధరించి శివ పార్వతీదేవీల పటానికి పసుపు కుంకుమ పెట్టి తెల్లటి పువ్వులతో అలంకరించుకోవాలి.. నైవేద్యంగా బూరెలు, గారెలు, అన్ని ఫలాలను సమర్పించుకోవచ్చు.. కార్తీక పౌర్ణమి రోజున శివ అష్టోత్తరమ్, లింగాష్టకం వంటి పారాయణ, అష్టోత్తరాలను పఠించడం వల్ల పాపాలు తొలగిపోతాయని భక్తుల విశ్వాసం..

# భక్తిపారవశ్యంతో కార్తిక వైభవం..!

(మొదటి పేజీ తరువాయి ) : కల్పించేందుకై దేవస్థానం పర్యవేక్షకులకు,ఇతర సిబ్బందికి ప్రత్యేక విధులను కేటాయించడం జరిగింది.కార్యనిర్వహణాధికారి పెద్దిరాజు ఎప్పటికప్పుడు దర్శనం క్యూలైన్లును,ఆర్జిత క్యూలైన్లు ఆలయ ప్రాంగాణాన్ని పరిశీలిస్తు పరిస్థితిని సమీక్షిస్తున్నారు.
**దర్శనం ఏర్పాట్లు:** కాగా భక్తుల రద్దిని ధృష్టిలో పెట్టుకోని వేకువజామున గం.3.00లకు ఆలయ ద్వారాలు తెరచి,ప్రాతకాల పూజల అనంతరం వేకువజామున గం.4.30ల నుంచి సాయంకాలం గం.4.00ల వరకు దర్శనాలు కల్పించబడ్డాయి.అదే విధంగా తిరిగి సాయంత్రం గం.5.30ల నుంచి దర్శనాలు కొనసాగాయి.
ఈ రద్ది రోజులల్లో భక్తులకు స్వామివారి అలంకార దర్శనం మాత్రమే కల్పించబడుతుంది. ఈ రద్దిరోజులలో సామూహిక అభిషేక సేవాకర్తలకు కూడా అలంకార దర్శనం మాత్రమే కల్పించబడుతుంది.అదే విధంగా రద్దిరోజులలో గర్భాలయ అభిషేకాలు పూర్తిగా నిలుపుదల చేయబడుతాయి.రెండు విడతలుగా ఆర్జిత చండీ హోమము మరియు రుద్రహోమం జరిపించబడుతున్నాయి.గర్భాలయ ఆర్జిత అభిషేకాలు,సామూహిక ఆర్జిత అభిషేకాలు నిలుపుదల చేయబడ్డాయి.భక్తుల సౌకర్యార్థం శ్రీస్వామిఅమ్మవార్ల అలంకార దర్శనం మాత్రమే అవకాశం కల్పించబడింది.అదే విధంగా కార్తికమాసంలో మొత్తం 13 రోజులు (భక్తులరద్ది అధికంగా ఉండే రోజులు)శ్రీస్వామివార్ల స్పర్శదర్శనం కూడా నిలుపుదల చేసి శ్రీస్వామివార్ల అలంకార దర్శనం మాత్రమే కల్పించబడింది.
**కార్తికదీపోత్స వం:** భక్తులు కార్తికదీపారాధన చేసుకునేందుకు వీలుగా ఆలయ ఉత్తర మాడ శివవీధి మరియు గంగాధరమండపం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగింది.
లడ్డుప్రసాదాలు:- కార్తికమాసంలో వచ్చే భక్తుల రద్దిని దృష్టిలో ఉంచుకుని అవసరమైన సంఖ్యాలో లడ్డు ప్రసాదాలు సిద్దం చేయబడ్డాయి.మొత్తం 10 కౌంటర్లల ద్వారా ఈలడ్డు ప్రసాదాలు విక్రయించబడుతున్నాయి.
**క్యూలైన్లలో అల్పాహారం:** కార్తికమాసమంతా క్యూకాంప్లేక్స్ లో వేచిఉండే భక్తులకు నిరంతరం అల్పాహారం,బిస్కేట్లు మరియు మంచీనీరు,అందజేయబడుతున్నాయి.అదే విధంగా ఈ ఉధయం వేళలలో వేడిపాలు కూడా అందజేయబడ్డాయి.
**అన్నప్రసాద వితరణ:** భక్తులకు అన్నదాన భవనంలో ఉదయం 10.30 నుండి అన్నప్రసాదల వితరణ చేయబడుతున్నాయి.అలాగే సాయంత్రం 6.30 గంటల నుండి భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేయబడుతుంది.
**సాంస్కృతిక కార్యక్రమాలు:** ఆలయ నిత్యకళావేదిక వద్ద ప్రతిరోజు ధార్మిక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# మాలమల్లేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

**హొళగుంద,నవంబరు 26,ప్రభాతవార్త :** మండలంలోని నెరణికి,నెరణికి తాండ,కొత్తపేట గ్రామాల మద్య ఎత్తైన కొండల్లో వెలసిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీకమాసం రెండవ ఆదివారం కావడంతో ఆలయ అర్చకులు జయమల్లప్పస్వామి,మల్లికార్జున స్వామిలు మాలమల్లేశ్వర స్వామికి జలాభిషేకం,బండారు అర్చన, అమ్మవారికి కుంకుమార్చన,మహామంగళారతినిచ్చి విశేష పూజలు చేశారు. మహిళలు ప్రతిమెట్టుకు బండారు అంటిస్తూ గిరిపైకి ఎక్కారు. విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు,సభ్యుల ఆద్వర్యంలో అన్నదాన వసతి కల్పించారు. ఈ పూజల్లో పెద్దఎత్తున భక్తులు పాల్గొనడంతో దేవరగట్టు ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.

# వైభవంగా శ్రీగిరి క్షేత్రంలో జ్వాలాతోరణం

– పంచలింగేశ్వర స్వామి ప్రత్యేక పూజలు – భక్తజన సందోహం మద్య పల్లకి సేవ



**ఆస్పరి,నవంబరు 26,ప్రభాతవార్త**
మండల పరిధిలోని బిణిగేరి గ్రామ కొండల్లో శ్రీగిరి క్షేత్రంలో వెలసిన శ్రీ పంచలింగేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం ఆలయ నిర్వాహకులు శ్రీనివాసనాయన,రమాదేవి దంపతుల ఆద్వర్యంలో కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని లక్షదీపోత్స వ జ్వాలాతోరణం కార్యక్రమాన్ని రాష్ట్రకార్మిక శాఖఖమంత్రి గుమ్మనూరు జయరాం తనయుడు,యువ నాయకుడు గుమ్మనూరు ఈశ్వర్,గుమ్మనూరు మహేంద్రలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఉదయం పంచలింగేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీకమాసం పురస్కరించుకుని శ్రీగిరి క్షేత్రంలో ఉసిరిచెట్టుకు ప్రత్యేకపూజలు,కార్తీక వనభోజనం నిర్వహించారు. సాయంత్రం పంచలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి పల్లకిసేవని ఊరేగించారు. 7.30గంటలకు గ్రామంలో చిన్న,పెద్దల మద్య లక్ష దీపోత్స వం జ్వాలాతోరణం ,పల్లకి సేవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రి భజన,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆస్పరి సొసైటీ చైర్మన్ కట్టెల గోవర్ధన్,జిల్లా కెడిసిసి డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర,ప్రకాష్,ఎంపిటిసి రాధాకృష్ణ,మాజీ సొసైటీ చైర్మన్ కేశవరెడ్డి,దత్తాత్రేయరెడ్డి,సొసైటీ సిఈఓ అశోక్,వైసిపి నాయకులు, తిమ్మప్ప,ప్రకాష్ యాదవ్,సోమన్న,బిణిగేరి వెంకటేష్,తలారి భీమన్న, శంకరయ్య,వీరేష్,సుధా,నాగరాజు,సూరి,తిక్కయ్య,రవిచంద్ర,రవీంద్రబాబు,నీలకంఠ,రావ ణాంజిని,మూకన్న తదితరులు పాల్గొనా న్నరు.

# ఘనంగా భక్త కనకదాసు జయంతి వేడుక

**మద్దికెర,నవంబరు 26,ప్రభాతవార్త**
మండల కేంద్రంలో బీరప్ప దేవాలయం నందు శ్రీ భక్త కనకదాసు జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా విగ్రహ పటమునకు పూజలు చేసి మిఠాయిలు పంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో లక్ష్మీ నారాయణ, ముజ్జురు, రామానుజులు,గడ్డం రామాంజనేయులు,ఈశ్వరయ్య, పక్కీరప్ప,శివ,గుడి ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ నాయకుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బీసీ

**బనగానపల్లెరూరల్, నవంబర్26, ప్రభాతవార్త:**



బనగానపల్లె మండలంలోని యనకండ్ల గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు కె.మద్దిలేటి ఇటీవలే అనారోగ్యానికి గురికా వడంతో వైద్యులు ఆయన కాలును తొలగించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి స్వయంగా తానే యనకండ్ల గ్రామంలోని బాధితుడి నివాసానికి చేరుకుని పరామర్శించారు.అనంతరం మద్దిలేటికి ఆర్థిక సహాయాన్ని అందజేసి తన ఔదార్యాన్ని చాటుకున్నారు.ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ మద్దిలేటి ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని అదే విధంగా ధైర్యంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు బొబ్బల గోపాల్‌రెడ్డి,పలువురు ఉన్నారు.

# టిడిపి జిల్లా పెసిడెంట్ మల్లెలపై.. డోన్ నేతలు 'ఫైర్'

(మొదటి పేజీ తరువాయి ) : ఏదో ఊహించుకుని పాపం కోట్ల – కెయి కుటంబాల రాజకీయానికి సాక్షినంటూ ప్రకటించుకోవడం తన అవివేకితనాన్ని అందరికీ తెలియజేసినట్లు వుందన్నారు. ఇన్‌చార్జి పదవికూడా పాపం ఆయన వ్యాపారం అనుకుంటూ కెయి కుటుంబం వస్తే తానే రూ.10కోట్లు ఇస్తానని చెప్పడం అపహాస్యంగా వుందన్నారు. అంతడబ్బున్నప్పుడు కోటి ఖర్చుపెట్టి కొత్తకోటలో వార్డ్ మెంబర్, సర్పంచ్‌గా, ఎంపిటిసిగానైనా గెలవవచ్చుకదాయని ఎద్దేవాచేసారు. ఏ హోదాతో మీటింగ్‌లో కూర్చుని మాట్లాడుతున్నావని కెయి కుటుంబానికే డబ్బులిచ్చేంతవాడివా నువ్ అంటూ ఎక్కువగా ఊహించుకోవద్దని ప్రశ్నించారు. పార్టీ కార్యాలయంలో సమావేశం జరపకుండా ఒక బిసి నాయకుడైన చంద్రపల్లి లక్ష్మి నారాయణ స్వగృహంలో జిల్లా అధ్యక్షులు మీటింగ్ పెట్టడమంటూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లుగా కాదాయని ప్రశ్నించారు. ఆదివారం మధుఫంక్షన్‌హాల్‌లో జరిగిన ప్రెస్‌మీట్‌లో కెయి వర్గానికి చెందిన మాజీ ప్రజాప్రతినిదులైన మాజీ ఎంపిపి టిఇ శేషఫణిగౌడ్, ప్యాపిలి మాజీ ఎంపిపి తొప్పెల శ్రీనివాసులు, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ టిఇ కేశన్నగౌడ్, మాజీ సర్పంచ్ అలేబాద్ పరమేష్, సీనియర్ టిడిపి నేతలు చంద్రపల్లి ఆచారి, చిట్యాల మద్దయ్యగౌడ్, భూమా నాగన్న తదితరులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.
**బుగ్గనను ఢీకొనే సమర్థుడు కావాలనడం తప్పా...** డోన్ నియోజకవర్గంలో ఆర్థికమంత్రి బుగ్గన రాజారెడ్డి అభివృద్ది పనులు చూస్తూ ప్రజానీకానికి దగ్గరవుతూ ప్రజాబలాన్ని తనవైపుకు బలంగా తిప్పుకుంటున్న పరిస్థితుల్లో అంతటి స్థాయివ్యక్తిని ఢీకొట్టేందుకు సరైన సమర్థుడైతే ఢీకొట్టేందుకు బాగుంటుందని తాము కోరుకోవడం పార్టీ వ్యతిరేకమాయని ప్రశ్నించారు. ప్రస్తుత ఇన్‌చార్జి దర్మారం పోటీ ఇవ్వగలడాయని అందుకే తమకు 40ఏళ్ళ చరిత్రతో ప్రజలకు దగ్గరైన కెయి కుటుంబం పోటీచేస్తే టిడిపి జెండా ఎగిరేస్తామని చెప్తున్నామని అంతేగాకుండా జిల్లాలో ఒక్కటైనా బిసిలకు ఇవ్వరా అని కోరుతున్నట్లు చెప్పారు.
**అడ్డంలేకుండా మైన్, వైన్ వ్యాపారం ఎలా జరుగుతుందో...** వైకాపా ప్రభుత్వంలో చిన్న బంకు పెట్టుకోవాలన్న తమకు ఆంక్షలు, అడ్డంకులు, ఇబ్బందులు కల్గిస్తుంటే ప్రస్తుత ఇన్‌చార్జి వ్యాపారాలు మాత్రమే ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరుగుతుండంలోగల అంతర్యమేమిటో పార్టీ అధిష్టానం తెలుసుకోవాలన్నారు. తనకున్న మైన్, వైన్ వ్యాపారాలకు ఏనాడైనా ఎవరైనా అడ్డంకులు కల్పిస్తున్నారాయని ప్రశ్నించారు. ఎందుకంటే మంత్రితో లోపాయికారి ఒప్పందం చేసుకుని వ్యాపారాలకు అడ్డులేకుండా చేసుకుంటున్నది వాస్తవమాకాదాయన్నారు.
**మల్లెల జిల్లా అధ్యక్షుడా...డోన్‌కు మాత్రమే అధ్యక్షుడా...?** జిల్లాలో ఆళ్ళగడ్డ, ఆత్మకూరు, నంద్యాల నియోజకవర్గాల్లో సైతం పార్టీలో ఆంతర్గత కుమ్ములాటలు జరుగుతున్నాయని అయితే ఆ నియోజకవర్గాల్లో పర్యటించేందుకు ధైర్యం లేని మల్లెల రాజశేఖర్ ఒక్క డోన్‌కుమాత్రం ఆగమేఘాలమీద మీటింగ్ పెట్టడంతో అంతర్యమేమిటని ప్రశ్నించారు. ఇక్కడైతే బిసిలు ఉండేది ఏమనరులే...అక్కడకు పోతే ఫలితం వేరుగా వుంటుందని కాదాయన్నారు. జిల్లాలో ఏ ప్రాంతం తిరగని ఈయన కేవలం డోన్‌లో మాత్రం తిరుగుతుంటే డోన్‌కు మాత్రమే అధ్యక్షుడన్న అనుమానం కల్గుతుందన్నారు. ఆస్థానంలో కూర్చునేందుకు ఎవరి బిక్షనో ఒక్కసారి ఆలోచించుకోవాలన్నారు. వైకాపాలో జడ్పీటిసిగా గెలిస్తే ఆ పార్టీకి వెన్నుపోటు పొడిచి కెయి సోదరుల పుణ్యమాయని జడ్పీ ఛైర్మన్ అయిన సంగతిని మర్చిపోయావాయని ఎద్దేవాచేసారు. కయి కుటుంబంమీదనే చర్యలు తీసుకునేంత దమ్మునీకుందాయని ప్రశ్నించారు.
**ఎవర్ని అడిగి ఇన్‌చార్జి ప్రకటించారు:** కార్యకర్తల మనోభావాలు తెలుసుకోకుండా కెయి ప్రతాప్‌కు జ్వరం వస్తే ఆయనను లోబర్చుకుని ఆయన సూచిస్తే అప్పటికప్పుడు ఆగమేఘాలమీద ఇన్‌చార్జిని ప్రకటిస్తారాయన్నారు. కేవలం కెయి ప్రతాప్ ఒక్కరి నిర్ణయాన్ని మొత్తం కెయి కుటుంబానికే అంటగడుతూ వాళ్లు వద్దన్నందుకే మేం ఇన్‌చార్జి తీసుకున్నామంటూ తప్పుడు ప్రకటనలు చేస్తారాయని కోరారు. అయినప్పటికి ఆరోజుకూడా కోట్ల కెయి కుటుంబాలు వస్తే ఇన్‌చార్జి పదవిని అప్పచెపే ఎందుకు సిద్దంగావుంటానన్న ఈయన ఇప్పటికి రెండుసార్లు డోన్‌ను వీడను అని కెయి ప్రభాకర్ అన్నతర్వాతకూడా చెప్పినమాటకు కట్టుబడి అప్పగించారాయని అన్నారు. ఎక్కడో ఎసి హోటల్లలో కూర్చుని ఇన్‌చార్జిని ప్రకటిస్తారా లేక కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటుచేసి వారి మనోబావాలు తెలుసుకుని ప్రకటిస్తారో పార్టీ అధిష్టానమే సమాదానం చెప్పాలన్నారు. ప్రెస్‌మీట్‌లో మాజీ ఎంపిపి టిఇ శేషఫణిగౌడ్, ప్యాపిలి మాజీ ఎంపిపి తొప్పెల శ్రీనివాసులు, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ టిఇ కేశన్నగౌడ్, మాజీ సర్పంచ్ అలేబాద్ పరమేష్, సీనియర్ టిడిపి నేతలు చంద్రపల్లి ఆచారి, చిట్యాల మద్దయ్యగౌడ్, భూమా నాగన్న తదితరులు ఆరోప ణలు సందించగా సమావేశంలో టిడిపి (కెయి) నేతలు యాపదిన్నె రంగన్న, గోసానిపల్లి శ్రీరాములు, వెంకటాపురం పెద్దయ్య, ఉడుములపాడు ఆదినారాయణ, ఓబులాపురం మనోహర్, కమలాపురం అరవింద్, దర్మారం సంజీవ, కిరణ్‌యాదవ్, జలదుర్గం రమణగౌడ్, కొచ్చెర్వు అశోక్, వలసల బాలుడు, మద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ కాలేజీలో బూతు వీడియోల రచ్చ

(మొదటి పేజీ తరువాయి ) : పరిశోధన ఆధారంగా డిలీట్ చేయించారు. లింగేశ్వర ఇచ్చిన రూ.3 లక్షల నగదుతో పాటు ఆయన వారికి రాసిచ్చినరెండు ప్లాట్లను తిరిగి వెనక్కి ఇప్పించారు. తర్వాత వీడియో తీసిన ఇద్దరితో పాటు కొత్తగా బ్లాక్ మెయిల్ చేసిన మరో నలుగురిని కలిపి ఆరు మందిని కర్నూలు ఎమ్మార్వో ముందు హాజరపరిచారు. ఇలాంటి బ్లాక్ మెయిల్ చేస్తే తీవ్రమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరికతో బైండోవర్ చేశారు. ఆ మేరకు కర్నూలు తాశీల్దారు కార్యాలయంలో బైండవర్ కేసు 52/2023గా నమోదయింది. ఇదంతా లింగేశ్వర్ పోలీసులకు చెప్పిన కథనం మేరకు జరిగిన అంశం.
ఇందులో కొందరు విద్యార్థి సంఘాల నాయకులు మరో కథనాన్ని వినిపిస్తున్నారు. అక్కడ సదరు వ్యక్తి తన ఛాంబర్‌లో విద్యార్థినుల పట్ల తీవ్రంగా వ్యవహరించినట్లు ఆరోపణలున్నాయి. వేర్వేరు కారణాలతో కొందరిని భయపెట్టి లోబరుచుకున్నట్లు ఆరోపించారు. అలాంటి విద్యార్థినులతో బూతు వ్యవహారాలు నడుపుతుండగా కళాశాల సిబ్బంది వీడియోలు తీశారంటున్నారు. అమాయకులైన విద్యార్థుల జీవితాలతో ఆడుకున్నారనే విమర్శలు ఉన్నాయని చెబుతున్నారు. అసలు ఆయన జరిపిన కామకేళిపై విచారణ జరుపకుండా పోలీసులే దానిని ఎందుకు క్లోజ్ చేశారని ప్రశ్నిస్తున్నారు. ఆ వీడియోలలో ఉన్నది మైనర్ అమ్మాయిలే కావున వారు బాధితులే అవుతారు కావున వారు వివరాలు బయటకు రాకుండా సదరు కామాంధుడిని శిక్షించాలంటున్నారు. పోలీసులు బ్లాక్ మెయిలర్ లను పట్టుకుని శిక్షించారే కానీ, అసలు బూతు వ్యవహారం నడిపిన వ్యక్తిని ఎందుకు క్షమించారని విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి వ్యవహారాలు ఎప్పటి నుంచి జరుగుతున్నాయి. ఇందులో బాధితులు ఎంత మంది ఉన్నారు అనే కోణంలో విచారణ చేసి కళాశాలపై ఖచ్చితమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.
ఏది ఏమైనా ఈ వ్యవహారంలో పోలీసులు పెద్ద నేరగానికి అండగా ఉంటూ... చిల్లర కోసం బ్లాక్ మెయిల్ చేసిన చిన్న నేరగాళ్లను శిక్షించడం ఎంతవరకు సబబు అని ప్రజా సంఘాల నేతలు ప్రశ్నిస్తున్నారు. అయినా బ్లాకమెయిల్ చేస్తే కేవలం బైండోవర్ కేసులో సరిచేస్తారా.. ఇదంతా అసలు విషయం బయటకు రాకుండా చేయడానికి మాత్రమే చేసినట్లుందంటున్నారు. అంతగా అతనికి సహాయం చేయడానికి గల కారణాలేంటి అంటున్నారు. అసలు ఇందులో పోలీసులు చేసింది ఏమిటి అని ప్రశ్నిస్తున్నారు. విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న వారి విషయంలో ఫిర్యాదు లేదని వదిలేస్తారా..? అలా వదిలేయడం అంటే అలాంటి వ్యవహారాలను ప్రోత్స హించడమే అవుతుందని ప్రజాసంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా ఈ విషయంలో సమగ్ర దర్యాప్తు జరిపి ప్రభుత్వ పనితీరుపై ప్రజలకు... ముఖ్యంగా విద్యార్థినుల తల్లిదండ్రులకు నమ్మకం కలుగేలాగా చర్యలు తీసుకోవాలనే డిమాండ్ విన్పస్తోంది.
**డిఎస్పీ వివరణ ...** ఈ వ్యవహారంలో కర్నూలు డిఎస్పీ విజయశేఖర్‌ను ప్రభాతవార్త వివరణ కోరగా... నారాయణ కళాశాల సీఈవో లింగేశ్వర్ తన వద్దకు వచ్చాడని ఆయన తెలిపారు. తన ఛాంబర్‌లో జరిగే విషయాలను కళాశాలలో పనిచేసే కొందరు వీడియోలు తీసి తనను బ్లాక్ మెయిల్ చేశారని చెప్పారన్నారు. బ్లాకియిల్ చేయదగ్గ అంశం అందులో ఏముంది అని ప్రశ్నించగా కళాశాలకు గతంలో పనిచేసిన ఒక ఉద్యోగితో సన్నిహితంగా ఉన్నట్లు లింగేశ్వర్ చెప్పాడన్నారు. ఇలాంటి వ్యవహారాలు మంచిది కాదని తాను కూడా ఆయనను మందలించానని వివరించారు. ఆ విషయంలో వీడియోలు తీసిన వారు బ్లాక్ మెయిల్ చేశారని చెప్పాడన్నారు. వారి నుంచి కాపాడాలని కోరాడన్నారు. ఆ మేరకు తాము విచారణ చేపట్టామని వివరించారు.
**తాశీల్దారు వివరణ...** ఈ విషయంలో కర్నూలు రూరల్ తాశీల్దారును వివరణ కోరగా... నారాయణ కళాశాలకు సంబంధించి బ్లాక్‌మెయిల్ వ్యవహారం జరిగిందని తన వద్ద కర్నూలు తాలూకా పోలీసులు ఆరుగురిని బైండోవర్ చేశారని ఆయన వివరించారు. ఈ నెల 18వ తేదీన బైండోవర్ కేసు నంబరు 52/2023గా నమోదు చేశామన్నారు. సీఈవో లింగేశ్వర్‌ను అదే కళాశాలలో పనిచేసే ఇద్దరు బ్లాక్‌మెయిల్ చేసినట్లు పోలీసులు నివేదికలో వివరించారన్నారు. అదేవిధంగా బ్లాక్‌మెయిలర్లకు రూ.3 లక్షల నగదుతో పాటు, రెండు ప్లాట్లు ఇచ్చారని తెలిపారు. ఆ విషయంలో బ్లాక్ మెయిలర్లతోపాటు వారికి సహకరించిన మరో నలుగురిని బైండోవర్ చేశారని వివరించారు.

# తేదేపా కార్యకర్తను పరామర్శించిన బీసీ ఇందిరారెడ్డి

**బనగానపల్లెరూరల్, నవంబర్26, ప్రభాతవార్త:**



బనగానపల్లె మండలంలోని యనకండ్ల గ్రామానికి చెందిన గడ్డం మల్లికార్జునరెడ్డి ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు.అనంతరం ఆసుపత్రిలో చికిత్స తీసుకుని ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారు.ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి సతీమణి రా ష్ట్ర థాయ్‌బాక్సింగ్ ఛైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి యనకండ్ల గ్రామంలోని బాధితుడి నివాసానికి చేరుకుని పరామర్శించారు.అనంతరం ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యంగా ఉండాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో బొబ్బల గోపాల్‌రెడ్డితోపాటు పలువురు ఉన్నారు.

# వార్డెన్ల కష్టాలు ఎవరు తీరుస్తారు

**పత్తికొండ, నవంబర్26, ప్రభాతవార్త:** ప్రభుత్వం ఏర్పాటుచేసిన సాంఘిక సంక్షేమ హాస్టళ్లకు రైస్ డీడీలు కడుతూ నెట్‌బిల్ వారి చేతుల ద్వారా కడుతూ ప్రభుత్వం ఏర్పాటుచేసినటువంటి సాంఘిక సంక్షేమశాఖలో వార్డెన్లకు పనిభారం మోపుతూ ప్రభుత్వం నిధులు మంజూరుకు చేయకుండా హాస్టళ్లకు రైస్ కూడా వార్డెన్లతోనే డీడీలు కట్టిస్తూ గత ప్రభుత్వం దానికి సంబంధించిన శాఖ అధికారులే డీడీలు కడుతూ హాస్టళ్లకు రైస్‌మాత్రం సప్లయ్ చేసేవారన్నారు.ఈ ప్రభుత్వంలో మాత్రం డీడీలు మీరే కట్టుకోవాలని చెప్పడంతో ఆ బిల్లులు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితుల్లో వార్డెన్లు ఆందోళన చెందుతున్నారు.పాత పద్దతి ప్రకారమే హాస్టళ్లకు రైస్ సప్లయ్ చేయాలని నిర్వహణ ఖర్చులను కూడా సక్రమంగా అందించడంలేదన్నారు.ప్రభుత్వం,ప్రభుత్వాధికారులు ఇలాంటివి దృష్టిలో పెట్టుకుని పాత పద్దతినే కొనసాగించే విధంగా చూడాలని వారు కోరుతున్నారు.

# వైకాపా ప్రభుత్వంతో ప్రజలు విసుగు చెందారు-తెదేపా

**వెల్దుర్తి,నవంబర్26,ప్రభాతవార్త :** వైకాపా ప్రభుత్వంతో ప్రజలు విసుగు చెందారని మార్పు కోరుకుంటున్నారని మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్,యువనాయకులు బొమ్మన రమా కాంత్‌రెడ్డి అన్నారు.వెల్దుర్తి పట్టణంలోని 10వ వార్డులో ఆదివారం వారు తెదేపా నాయకులు, కార్యకర్తలతో కలిసి బాబు ష్యూరిటి-భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు తెదేపా మెనిఫెస్టోలో పొందుపరచిన సంక్షేమ పథకాలను వివరించారు.వైకాపా ప్రభుత్వం అందిస్తున్న పథకాల కన్న మేలు చేసేలా తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వంలో రాబోవు రోజుల్లో అమలు చేస్తారన్నారు.వైకాపా ప్రభుత్వంలో తెదేపా శ్రేణులను అక్రమ కేసులతో అరెస్టులు చేసూ_ కక్ష్యసాధింపుకు పాల ్పడుతున్నారన్నారు.రాష్ట్ర ప్రజానీకం అన్ని గమనిస్తూ ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్, యువనాయకులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి,నాయకులు వీరభద్రుడు, యం.బజారు,మెకానిక్ నారాయణ,రాఘవేంద్రగౌడ్,మహేష్,ప్రసాద్,చరణ్,జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరి పై ఉంది

**చాగలమర్రి,నవంబర్26,ప్రభాతవార్త:** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగ హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరి ఉందని ఎంపిపి వీరభద్రుడు,జేసీఎస్ జిల్లా కోఆర్డినేటర్ షేక్‌బాబులాల్‌లు తెలిపారు.ఆదివారం చాగలమర్రి పట్టణంలోని ఎంపిపి కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్స వం సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే మనం ఈనాడు పలు రకాల హక్కులను పొందామని అలాగే స్వతంత్రంగా తిరగలుగుతున్నమన్నారు.ఈ హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రతిఒక్క పౌరుడి పై ఉందని తెలిపారు.మత,జాతి,వర్ణ వివక్ష లేకుండా ప్రతి పౌరుడికి సామాజిక,ఆర్థిక,రాజకీయ,సమన్యాయం అందించడమే భారత రాజ్యాంగ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ముల్లా రఫి,సర్పంచ్ గోవిందయ్య,సేవాదళ్ అధ్యక్షులు గణేష్‌రెడ్డి ,సాగునీటి సంఘం అధ్య క్షులు శేషురమేష్,మార్కెట్‌యార్డు డైరెక్టర్ జాబీర్,వార్డు సభ్యులు బురానుద్దీన్, షరీఫ్, నాయకులు గేట్ల మాబు,రంగయ్య,ఖాదర్‌బాషా,నాగేంద్ర కుమార్,షబ్బీర్, పుల్లయ్య,ప్రచారకార్యదర్శి పెయింటర్ రఫి,రంగస్వామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాదయాత్రగా శ్రీశైలంకు వెళ్లిన గని గ్రామభక్తులు

**గడివేముల, నవంబర్26, ప్రభాతవార్త;** మండలంలోని గని గ్రామానికి చెందిన భక్తులు ప్రతి సంవత్సరంలాగానే ఈ సంవత్సరం కూడా కార్తీక పౌర్ణమి సందర్భంగా 85 మంది భక్తులు పాదయాత్రగా శ్రీశైలంకు బయలుదేరి వెళ్లారు. పాదయాత్ర భక్తులకు గని పాదయాత్ర కమిటీ అన్ని వసతులు ఏర్పాటు చేసినట్లు కమిటీ సభ్యులు వై.శివప్ప, గని ప్రతాపరెడ్డి, ఎస్.ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.

# రైతుల సంక్షేమానికి వైసీపీ పెద్దపీట

**చాగలమర్రి,నవంబర్26,ప్రభాతవార్త:** జగనన్న ప్రభుత్వంలో రైతులకు పెద్దపీట వేశారని ఎంపిపి వీరభద్రుడు,జేసీఎస్ జిల్లా కోఆర్డినేటర్ షేక్‌బాబులాల్‌లు తెలిపారు.ఆదివారం చాగలమర్రి పట్టణంలోని ముత్యాలపాడు బస్టాండ్ సమీపంలో వైసీపీ నాయకులు,జలకళ నియోజకవర్గ కాంట్రాక్టర్ సుందూరు వెంకటరమణ ఏర్పాటుచేసిన వెంకటేశ్వర బోర్‌వెల్స్ కార్యాలయాన్ని వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో వైఎస్సార్ జలకళ కింద రైతులకు వైఎస్సార్ ప్రభుత్వం వచ్చిన తరువాత సుమారు 350బోర్లు వేయడం జరిగిందని తెలిపారు.వైఎస్సార్ జలకళ కింద పేర్లు నమోదు చేసుకున్న రైతులు ఈ కార్యాలయం వద్ద సంప్రదించాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ముల్లా రఫి,సర్పంచ్ గోవిందయ్య,సాగునీటి సంఘం అధ్యక్షులు శేషు రమేష్,వైసీపీ నాయకులు గణేష్‌రెడ్డి,మనోహర్‌రెడ్డి,ప్రభుకాంతయ్య,ఖాదర్ బాషా,మార్కెట్‌యార్డు డైరెక్టర్ జాబీర్,ఓబులేసు,మాబుసున్నా,వార్డుమెంబర్లు బురానుద్దీన్,షరీఫ్,గేట్ల మాబు,ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫి,నాగేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహ వృద్ధాశ్రమానికి అండగా ఉంటా

– టీడీపీ ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నేషపోగు కిరణ్మయి

**కోడుమూరు,నవంబర్ 26 ప్రభాతవార్త:** కోడుమూరు పట్టణంలో ఏర్పాటు చేసిన స్నేహ వృద్ధాశ్రమానికి అండగా ఉంటానని టీడీపీ ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నేషపోగు కిరణ్మయి హామీచ్చారు. ఆదివారం ఇక్కడ ఏర్పాటు చేసిన వృద్ధాశ్రమాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఈ ఆశ్రమంలో ఏ దిక్కు మొక్కు లేకుండా ఆనాథలుగా ఉన్న వృద్ధులను ఆప్యాయంగా పలకకరించి వారికి మనోధైర్యంను నింపారు. మీకందరికీ నేనున్నానని అధైర్యపడకండీ అని వారికి భరోసా ఇచ్చారు. ఆనాథలకు ఇక్కడ ఆశ్రమంను ఏర్పాటు చేసిన నిర్వాహకురాలు సుభాషిణిని ఆమె అభినందించారు. అనంతరం ఆమె వృద్ధులకు తాగడానికి సురక్షిత మంచినీటిని అందించేందుకు వాటర్ ప్యూరీఫై వాటర్ మిషన్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక స్నేహ వృద్ధాశ్రమ నిర్వాహకులు బ్యాంకు క్రిష్ణమూర్తి,అద్దుగుల వెంకట్రామిరెడ్డి,టీడీపీ నాయకులు పూర్ణచంద్రరావు,నేషపోగు తులస్సీ,గౌరీలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా జగనన్న పాలన

–ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

**వెల్దుర్తి,నవంబర్26,ప్రభాతవార్త :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా జగనన్న పాలన అందిస్తున్నారని జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,పట్టణ వైకాపా కార్యదర్శి వెంకటనాయుడు అన్నారు.మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని పాతబస్టాండ్‌లో ఆదివారం భారత రాజ్యాంగ దినోత్స వంను వారు గ్రామ సర్పంచ్ ముత్యాల శైలజదేవరాజ్,వైకాపా నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించారు.వారు అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ 1949,నవంబర్ 26న భారత రాజ్యాంగం ఆమోదం జరిగిందన్నారు.అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా గుర్తింపు పొందిందన్నారు.రచన కమిటీకి అధ్యక్షతన వహించిన అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా మనమందరం నడుచుకుంటున్నామన్నారు.భారత మొదటి రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ నేతృత్వంలోని రాజ్యాంగ సభ డాక్టర్.బాబాసాహెబ్ అంబేద్కర్ సారథిగా కమిటీ ఏర్పాటైందన్నారు.బడుగు,బలహీనవర్గాల వారికి జగనన్న ప్రభుత్వంలో మేలు జరుగుతుందన్నారు.విద్య,వైద్యంకు వైకాపా ప్రభుత్వం కోట్లాది రుపాయలు వెచ్చిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు తెలుగు రమేష్,పెద్దన్న,చిన్నయేసు,బాష తదితరులు పాల్గొన్నారు.
**–ఎస్సీ బాలుర వసతిగృహంలో భారత రాజ్యాంగ దినోత్సవం..**
సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో ఆదివారం హెచ్‌డబ్ల్యూఓ ఉస్మాన్‌బాష ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్స వాన్ని జరిపారు.ఈ కార్యక్రమానికి జడ్పీటిసి దాదిపోగు సుంకన్న ముఖ్యఅతిథిగా హాజరై అంబేద్కర్ చిత్రపటానికి వార్డెన్,విద్యార్థులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించి ప్రతిజ్ఞ బూనారు.

# ఘనంగా కార్తీకపౌర్ణమి వేడుకలు

**చాగలమర్రి,నవంబర్26,ప్రభాతవార్త:**
మండలంలోని పలు శివాలయాల్లో కార్తీక పౌర్ణమి వేడుకలను ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు.అలాగే స్థానిక చిన్నమకానం కాలనీలోని పాత శివాలయంలో వెలసిన రామలింగేశ్వరస్వామి ఆలయంలో ఆలయ కమిటీ ఛైర్మన్ రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో కార్తీకపౌర్ణమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పండితులు నాగభూషణం ఆధ్వర్యంలో కార్తీకదీపం,జ్వాలాతోరణం,పల్లకిసేవ వంటి కార్యక్రమాలను నిర్వహించారు.అలాగే స్థానిక సంతమార్కెట్ సమీపంలో ఉన్న బీమలింగేశ్వరస్వామి ఆలయంలో ఆలయ కమిటీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పలు అభిషేకాలు నిర్వహించారు. ఈ పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దీపారాధన జ్యోతులను వెలిగించారు.అలాగే అక్కడికి వచ్చిన భక్తులందరికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అల్పహారం, తీర్థప్రసాదాలు అందించారు.కమిటీ సభ్యులు దామోదర్,చక్రపాణి,ప్రసాదరెడ్డి,శ్రీనివాసుల గౌడ్, ఆనందప్రసాద్,రా ష్ట్ర మహిళా సాధికారిక సంస్థ డైరెక్టర్ శ్రీవిద్య,ఆర్ఎస్ రమణ,భక్తులు పాల్గొన్నారు.



స్థానిక కెసి కెనాల్ వినాయక్ ఘాట్ వద్ద కార్తీక దీపోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన, కెడిసిసి బ్యాంక్ చైర్మన్ విజయ మనోహరి,తదితరులు



# దళిత జాతి కోసం పాటుపడే నాయకుడు

: కూలీ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఎదిగిన ప్రజా నాయకుడు
: దళిత సమస్యలపైన చురుకుగా ఉద్యమాలు
: జిల్లాలో ఎమార్పీఎస్ నాయకుడుగా తనదైన శైలిలో ఉద్యమ పోరాటాలు
: అంబేద్కర్ ఆశయ సాధన కోసం ఉద్యమబాట



**ఆత్మకూరు నవంబర్26,ప్రభాతవార్త:** దళితుల కష్టాలను తెలుసుకుంటూ సమస్యలను పరిష్కరించుకుంటూ దళిత జాతి కోసం పాటు పడుతూ నేటి యువతరానికి ఆదర్శంగా నిలచి అంబేద్కర్ ఆశయ సాధన కోసం ఉద్యమ బాట పడుతూ ఎస్సీ వర్గీకరణలో తమ నాయకుడు చెప్పినమాటను దృష్టిలో ఉంచుకోని దళిత సామాజిక వర్గంలో తనకు అంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకునే విదంగా ఉద్యమ పోరాటాలు చేస్తున్న ఎమార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బుజ్జిపై ప్రత్యేక కథనం.. సామాన్యమైన జీవితం లో కష్టసుఖాలను తెలుసుకోని కుటుంబ పోషణ కోసం కూలిపని చేసుకోని జీవనం కొనసాగిస్తూ గ్రామంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలుసుకుంటూ ప్రజలందరికి నేను ఉన్నాను అంటూ భరోసా కల్పించి ఉద్యమ నాయకుడిగా ప్రజల గుండెలో పుట్టుకొని వచ్చే నేతగా ముందుకు వచ్చాడు. నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండల పరిధిలోని బాపణంతాపురం గ్రామానికి చెందిన బుజ్జి చిన్న గ్రామస్థాయి కమిటిల నుంచి ఎమార్పీఎస్‌లో కీలకమైన న్యాయకత్వ బాధ్యతలను చేపట్టారు. తన జాతి కోసం పాటుపడే విదంగా ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు కొనసాగించారు. నేడు జరిగే అంబేద్కర్ ఆశయ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని ఉద్యమకారుడుగా ప్రజలోకి దూసుకెళ్తూ న్నారు. గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి నుంచి జిల్లా స్థాయిలో ఎమార్పీఎస్ ఉద్యమ స్ఫూర్తికి నిదర్శనంగా బాటలు వేశారు. ప్రస్తుతం జరుగుతున్న ఉద్యమాలలో బుజ్జి ఎంతో కీలకమైన ప్రజా ఉద్యమాని చేపట్టారు. మందకృష్ణమాదిగ ఆశీస్సులతో ప్రజలో ముందుకు వెళ్తూన్నారు. జాతియ ఎమార్పీఎస్ నాయకులు చిలుక రాబిన్‌సన్ రాజు ఇచ్చిన అవకాశంతో కమిటిలలో జిల్లా నేతగా ఎదిగానని వివరించారు. మరో వైపు బాషపోగుల దరగయ్య జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరి ఉంటూ తన ఉద్యమానికి అన్ని విదాలుగా సహకరించిన్నట్లు సమాచారం. ఎమార్పీఎస్ జిల్లా నాయకులు నాగశేషులు సహకారంతోనే ఉద్యమాలలో చురుకుగా పాల్గోంటున్నారు. రాబోయో బావితరాలలో అంబేద్కర్ ఆశయాలతో పాటు జాతి కోసం ఉద్యమకారుడుగా ఎమార్పీఎస్ హక్కుల కోసం పోరాటాలు కొనసాగిస్తూ ఎస్సీ వర్గీకరణ సాదించేంత వరకు తమ ఉద్యమాని ప్రజలో చాటి చెప్పేవిదంగా జాతి కోసం పనిచేస్తున్నారు.

## ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

**కర్నూలు రూరల్,నవంబరు 26,ప్రభాతవార్త :** డిసెంబరు 2,3వ తేదీల్లో కర్నూలు నగరంలో జరిగే ఎస్ఎఫ్ఐ కర్నూలు జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సాయి ఉదయ్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల ఎస్ఎఫ్ఐ మొదటి మహాసభలు ఉల్చాల గ్రామంలో మండల నాయకులు అంజి అధ్యక్షతన జరిగాయి. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సాయి ఉదయ్ మాట్లాడుతూ కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతం నిత్యం కరువు,కాటకాలతో ఉండే జిల్లా అన్నారు. అక్షరాస్యతలో జిల్లా వెనుకబడి ఉందన్నారు. రాష్ట్రప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రకటించిన 103మండలాలో 23మండలాలు కరవు మండలాలు కర్నూలు జిల్లాలో ఉన్నాయంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. అందుకే జిల్లాలోని విద్యార్థులందరికి అన్ని రకాల ఫీజులు రద్దు చేసి కరువు స్కాలర్‌షిప్ కింద రూ.10వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా నాయకులు అమర్‌బాబు మాట్లాడుతూ కరూ ్నలు మండలంలోని అనేక గ్రామాల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు లేవన్నారు. ఆర్కే దుద్యాల,ఎదురూరు,తులిశాపురం,కొంతలపాడు గ్రామాలకు రోడ్డు సౌకర్యాలు లేవని రోడ్డు సౌకర్యం కల్పించి బస్సులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులు పరుశురాం,కార్యదర్శి అంజి,ఉపాధ్యక్షులుతో పాటు పదిమందితో నూతన కమిటీని ప్రకటించారు. ఈ సమావేశానికి వివిధ గ్రామాల విద్యార్థులు పాల్గొన్నారు.

## తుగ్గలిలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**తుగ్గలి,నవంబరు 26,ప్రభాతవార్త :** ప్రపంచంలోనే భారత రాజ్యాంగం అత్యుత్తమమైనదని అలాంటి రాజ్యాంగాన్ని అందించిన ఘనత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కి దక్కుతుందని రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సుధాకర్‌రెడ్డి,మండల సర్వేయర్ గాదిలింగప్పలు అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన తుగ్గలిలోని తహశీల్దార్ కార్యాలయం నందు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు,అధికారులు రాజ్యాంగబద్ధంగా సక్రమంగా తమ విధులను నిర్వహించాలని అన్నారు. భారతదేశంలో విభిన్న వర్గాల జాతులు, కులాలు,మతాలు ఉన్నప్పటికీ అందరు ఒకటిగా ఉండేలా చేసిన ఘనత మన రాజ్యాంగానికి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఓలు రెహమాన్, రామలింగప్ప,నాగలక్ష్మితో పాటు పలువురు పాల్గొన్నారు.

## డా.బిఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి

**ఆళ్లగడ్డ, నవంబరు 26, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ అమోద దినోత ్సవం సందర్భంగా ఆదివారం మాలమహానాడు అధ్వర్యంలో ఆళ్లగడ్డ పట్టణం కోవెలకుంట్ల రోడ్డులోని భారతరాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్, డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అరి ్పంచారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజ్యాంగం అన్ని చట్టాలకు మూలమని చట్టాలు రాజ్యాంగానికి లోబడి ఉండాలని దేశంలో అన్ని పండుగల మాదిరే రాజ్యంగ దినోత ్సవం కూడ అతిపెద్ద పండుగ అన్నారు. బడుగు బలహీనవర్గాలు, ప్రాథమిక హక్కులు, స్వేచ్ఛా స్వాత ంత్య్ర హక్కులు, కలిగి ఉన్నారంటే డా.బిఆర్ అంబేద్కర్ త్యాగఫలితమే అన్నారు. బడుగు బలహీనవర్గాల జీవితాలు మారాలని రాజ్యాంగం రాసి వారి తలరాతలు మార్చిన బాబాసాహేబ్ అంబేద్కర్‌కు జోహార్‌లు అని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నేగల జాన్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ డి జయప్రసాద్, తాలూక ప్రెసిడెంట్ నేరళ్ళ కళ్యాణ్, తాలూక అధ్యక్షులు ముని, ప్రధాన కార్యదర్శి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్వోకు ఆర్థికసాయం

**నంద్యాల క్రైం, నవంబరు 26, ప్రభాతవార్త:** గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల అధ్వర్యంలో విలేజ్ రెవిన్యూ ఆఫీసర్ ఆదిలక్ష్మీకి రూ.50 వేలు ఆర్థికసాయం అందించడం జరిగిందని రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ జి రవికుమార్, జిల్లా ప్రెసిడెంట్ జయవర్ధన్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదిలక్ష్మీ ఆళ్లగడ్డ మండలంలో వీఆర్వోగా పనిచేస్తున్నారు. ఎన్నికల డ్యూటీలో భాగంగా తమ విదులను ముగించుకొని తిరిగి ఆఫీసుకు వచ్చే క్రమంలో ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ జరిగింది. చికిత్స నిమిత ్తం నంద్యాల ఉదయానంద్ అసుపత్రిలో చేర్పించారని తెలిపారు. ఆదిలక్ష్మీ కోమాలో ఉన్నారు. ఈవిషయాన్ని గ్రామవార్డు సచివాలయ ఉద్యోగుల చైర్మన్ కాకర్ల వెంకటరామిరెడ్డి, గ్రామ వార్డు సచివాలయ అసోసియేషన్ ఎంప్లాయిస్ వైస్ ప్రెసిడెంట్ ఎం చంద్రశేఖర్‌రెడ్డి, దృష్టికి తీసుకెళ్లగా ప్రభుత్వం నుండి రావాల్సిన ఆర్థికసాయం అందేలా కృషిచేస్తామని తెలిపారు. సతీష్, సురేష్, ఉశేన్‌వలి, గంగాదేవి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతుకను నొక్కుతున్న వైసీపీ ప్రభుత్వం



**ఆళ్లగడ్డ, నవంబరు 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాజ్యాంగ విలువలను సైతం తుంగలో తొక్కి ప్రజల గొంతుకను అధికార వైసీపీ ప్రభుత్వం నొక్కుతుందని ఆళ్లగడ్డ జనసేన పార్టీ నాయకులు ఇరిగెల రాంపుల్లా ్రరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మత గ్రంధాలైన ఖురాన్, బైబిల్‌లను మనం ఎంత గౌరవిస్తామో అలాగే రాజ్యాంగాన్ని కూడ ఎంతో గౌరవించడం జరుగుతుందన్నాఉ. నేడు రాజ్యాంగ దినోత ్సవం సందర ్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యాంగ ఉల్లంఘన ప్రధానంగా మన రాష్ట్రంలోనే జరుగుతుందని ఇతర రాష్ట్రాలు వేలేత్తిచూపుతున్నాయన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో కూడ రాజ్యాంగ హక్కులను ఉల్లంఘీస్తు స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ అధికారులను కూడ పార్టీ కార్యకర్తలుగా మార్చేశారని విమర్శించారు. నియోజకవర్గంలో నకిలీ మందులు, నకిలీ ఎరువులు అరికట్టడంతో ఎమ్మెల్యే విఫలమయ్యారని మరో వైపు కెసి కెనాల్, తెలుగుగంగ ఆయకట్టు రైతులు నీళ్ల రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నా నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారన్నారు. ఇదే పునరావృతమైతే రానున్న ఎన్నికల్లో అధికార వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు సరైన గుణపాఠం చెబుతారని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ఇరిగెల నారాయణరెడ్డి, పెసరవాయి చాంద్‌బాషా, రాంపుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం స్ఫూర్తితో దేశం పురోగతి

– ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్



**ఆదోనిటౌన్, నవంబర్26, ప్రభాతవార్త;** రాజ్యాంగం స్ఫూర్తితోనే దేశం పురోగతి చెందుతోందని ఎమ్మెల్సీ డాక్టర్ మధసూదన్ అన్నారు. ఈ మేరకు ఆదివారం ఆదోని వైఎస్సార్సీపీ కార్యాలయంలో 73వ రాజ్యాంగ దినోత్సవం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అదేవిధంగా మున్సిపల్ కార్యాలయంలోనూ నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్, పట్టణ గౌరవాధ్యక్షులు చంద్రకాంత్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు దేవా, చైర్‌పర్సన్ బోయ శాంత మాట్లాడారు. స్వాతంత్ర్యం అనంతరం భారతదేశం రూపురేఖలను మార్చిన మహనీయుడు రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన ఆశయాలకు అనుగుణంగానే నేడు దేశం అన్ని రంగాల్లో రాణిస్తుందన్నారు.ప్రతి విద్యార్థి అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. రాజ్యాంగ వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం జిల్లా కార్యదర్శి జిలేకాబీ, మాజీ మున్సిపల్ చైర్మన్ దేవదాసు, మహిళా నాయకురాళ్లు శోభాలత, లక్ష్మి, లక్ష్మినారాయణ, గోపాల్, వీరాంజనేయులు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**పత్తికొండ,నవంబరు 26,ప్రభాతవార్త :** పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్‌లో భారత రాజ్యాంగ దినోత్స వం ఘనంగా నిర్వహించారు. ఆదివారం పాతబస్టాండ్ సమీపంలో ఎస్‌సి,ఎస్‌టి విద్యుత్ శాఖ డివిజన్ అధ్యక్షులు,రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కందనాతి చెన్నయ్య,పరమేష్‌లు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను యువత ముందుకుతీసుకెళ్లాలన్నారు. ఎస్‌సి,ఎస్‌టి,బిసి,మైనార్టీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. ఆయన రాజ్యాంగం రాయడం వలనే అందరు హక్కులు పొందుతున్నారని తెలియజేశారు. అంబేద్కర్ అమలు చేసిన రిజర్వేషన్‌తోనే హక్కులు సాధించుకుంటున్నారన్నారు. ఇలాంటి మహనీయులను ఎన్నటికీ మరువకూడదన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సమాఖ్య నాయకులు శ్రీనివాసులు,థామస్,డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గురుదాస్, రంగన్న, విలేకర్ల సంఘం నాయకులు రాముడు,రవికుమార్,ఏపిడబ్ల్యుజె తాలుక అధ్యక్షులు రంగడు,మధుబాబు,నాగరాజు,వడ్డే హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు రాజ్యాధికారం కల్పించాలి

**నందికొట్కూరు,నవంబర్ 26,ప్రభాతవార్త:** భారతదేశ చరిత్రలో స్వతంత్రం వచ్చినప్పటి నుండి 60 శాతం బీసీలకు ఒరిగిందేమిలేదని, ఎం.పి.లు, ఎమ్మెల్యేలు అన్ని ఉన్నత వర్గాలకే సీట్లు పరిమితం చేస్తున్నారని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు చింతకుంట కురుమూర్తి తెలిపారు. ఆదివారం స్థానిక బీసీ సంఘం భవనంలో నియోకవర్గం అధ్యక్షులు నాగలూటి గోకారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు బీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని, జనాభా ప్రాతిపదికన చట్ట సభలలోకి బీసీలకు అవకాశం కలిపించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన డిమాండ్ చేశారు. కులగణన చేపట్టడాన్ని స్వాగతిస్తున్నామని, ఎలాంటి లోపాలు ఏకుండా త్వరగా పూర్తి చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు విజయ్‌కుమార్, ఉద్యోగ సంఘం అధ్యక్షులు జాకీర్‌హుశ్శేన్, నాగేశ్వరావు, వేంకటేశ్వర్లు, ధను, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## తిక్కారెడ్డి అసత్య ప్రచారాలు మానుకోవాలి

– వైసిపి మండల అధ్యక్షులు భీంరెడ్డి



**మాధవరం(మంత్రాలయం),నవంబర్ 26,ప్రభాతవార్త:** మంత్రాలయం నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి అసత్య ప్రచారాలు మానుకోవాలని వైసిపి మండల అధ్యక్షులు భీంరెడ్డి,ఇంఛార్జ్ విశ్వనాథ్‌రెడ్డిలు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ఉన్న మాధవరం 1,2 రచ్చుమర్రి,బసలదొడ్డి ఎత్తిపోతల పథకాలను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత పథకాలను నేనే తీసుకువచ్చానంటూ తిక్కారెడ్డి కొత్తగా ప్రచారం చేసుకోవడం చాలా విడ్డూరంగా ఉందన్నారు.2014,2019 ఎని ్నకల్లో గెలవాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన ఎత్తిపోతల పథకాలను నేనే తీసుకువచ్చానంటూ రీల్స్ రిలీజ్ చేయడం సిగ్గుచేటన్నారు.ఎంఎల్ఏ బాలనాగిరెడ్డిపై గెలవలేక రాబేయే ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే ఉద్దేశంతో కొత్త వీడియోలు చేయించి అసత్య ప్రచారం చేసుకుంటున్నారని,తిక్కారెడ్డి ఎన్ని చేసినా నియోజకవర్గ ప్రజలు నమ్మేస్థితిలో లేరని గుర్తుచేశారు.వైసిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఎంఎల్ఏ ఆదేశాలతో నియోజకవర్గానికి ఆరు ఎత్తిపోతల పథకాలు మంజూరు చేసినట్లు తెలిపారు.రాబోయే ఎన్నికల్లో సైతం బాలనాగిరెడ్డి నాలుగోసారి ఎంఎల్ఏగా గెలుస్తారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రోగప్ప,బొజ్జప్ప,నారాయణ,శీను తదితరులు పాల్గొన్నారు.

## మిస్సింగ్ కేసు నమోదు

**మంత్రాలయం,నవంబర్ 26,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం పోలిస్ స్టేషన్‌లో ఓ బాలిక మిసి ్సంగ్ కేసు నమోదైనట్లు మాధవరం ఎస్ఐ కిరణ్‌బాబు ఆదివారం విలేకరులకు తెలిపారు.వివరాల మేరకు ఖగ్గల్లు గ్రామానికి చెందిన ఉప్పర శివశంకర్ కుమార్తె ఉప్పర వెంకటలక్ష్మి ఈనెల 20వ తారీఖు నుండి కనబడడం లేదన్నారు.అదేరోజు తమ కుమార్తెను ఇంటివద్ద వదిలి తాము పొలం పనులకు వెళ్ళినట్లు సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చేలోపు తమ కుమార్తె ఇంటిలో లేదని బంధువుల వద్ద ఎంత వెదికినా ఆచూకీ దొరకలేదన్నారు.బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా మిసి ్సంగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## యోగ మానవుని వ్యక్తిత్వమును, ఆరోగ్య పుష్టిని కలుగచేస్తుంది

– కడిసిసి చైర్మన్ ఎస్వీ విజయమనోహరి



**కర్నూలు న్యూసిటి, నవంబరు 26, ప్రభాతవార్త .:** నగరంలోని కట్టమంచి రామలింగారెడ్డి మెమోరియల్ మున్సిపల్ హైస్కూల్ ఎస్‌ఏపి క్యాంపు నందు ఏర్పాటు చేసిన యోగ అవగాహన మరియు శిక్షణ కేంద్రంనకు ముఖ్య అతిథిగా కెడిసిసి చైర్మన్ ఎస్వీ విజయమనోహరి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచానికి యోగను పరిచయం చేసింది భారతదేశమని యోగ వల్ల మన దైనందిన జీవితంలో ఏర్పడే అనేక సమస్యలకు ఉపశమనం కలుగుతుందని ఇటువంటి కార్యక్రమం చిన్నారుల కొరకు ఇక్కడ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. దీన్ని చిన్నారులు ఉపయోగించుకొని జ్ఞానంతో పాటు మంచి ఆరోగ్యంను పొందాలని కోరారు. కార్యక్రమంలో డా.మోక్షేశ్వర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి, యోగ మాస్టర్ వెంకటేష్, వైసీపీ నాయకులు ధరణి, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

**బండిఆత్మకూరు, నవంబరు 25, ప్రభాతవార్త:** మండలంలోని ఏ కోడూరు గ్రామంలో భారత రాజ్యాంగ 75వ అమోదవ దినోత ్సవాన్ని సర్పంచ్ మన్నె జ్ఞానభరణం, మన్నె కుమార్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అరి ్పంచారు. అనంతరం జై భీమ్ అని నినాదాలు చేశారు. ఈసందర ్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దేశ ప్రజలకు స్వేచ్ఛా సమానత్వం మరియు సౌభ్రాతత్వం అందిస్తు రాజ్యాంగాన్ని గౌరవిస్తు బాధ్యత గల పౌరులుగా రాజ్యంగం కల్పించిన ఫలాలు సమానంగా అనుభవిద్దామన్నారు. రాజ్యాంగ సూ ్ఫర్తితో నేటి ప్రభుత్వాలు భారతదేశాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి వైపు తీసుకెళ్తున్నాయన్నారు. భారత రాజ్యాంగం ఉపోద్ఘాతంతో మొదలై ప్రాథమిక సూత్రాలు అదేశాసుత్రాలు ప్రభుత్వాలు ఏర్పాటు, ఎన్నికలు బాషల ఏర్పాటుతో పాటు సమగ్ర అభివృద్ధి వివిధ భాగాలుగా రూపొందించబడిందన్నారు. కులాలకు మతాలకు, ప్రాంతాలకతీతంగా భిన్నత్వంలో ఏకత్వం చాటుతూ ప్రతిభారతీయుడు మెలగాలన్నారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహ కమిటీ సభ్యులు మిలటరీ నాగరాజు, పబ్బతి శ్రీకాంత్, డి సురేష్, బాలు, కిశోర్, చంద్ర, బాబు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ విలువల ప్రాముఖ్యతను గుర్తించాలి

**హొళగుంద,నవంబరు 26,ప్రభాతవార్త :** ప్రతిఒక్కరు రాజ్యాంగ విలువల యొక్క ప్రాముఖ్యతను గుర్తించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎం అమానుల్లా అన్నారు. ఆదివారం డాక్టర్‌బిఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అంటరానితనానికి,బడుగు,బలహీన వర్గానికి ఎనలేని సేవ చేశారన్నారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన జ్ఞాపకార్థం ప్రతి ఏటా నవంబరు 26న దేశంలో రాజ్యాంగ దినోత్సవం లేదా సంవిధాన్ దివాస్‌గా జరుపుకుంటారన్నారు. దీనిని నేషనల్ లాడే అని కూడా అంటారన్నారు. అలాగే తెలంగాణలో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా విజయం సాధిస్తుందన్నారు. అలాగే మద్యప్రదేశ్,చత్తీస్‌ఘడ్,మిజోరం,రాజస్థాన్ రాష్ట్రాల్లో కూడా కాంగ్రెస్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పరసప్ప,ఆలూరు పీరాసాబ్,రజాక్,ముస్తఫా, ఖలీల్‌సాబ్,సిద్దమల్ల,బసవ,రషీద్,రసూల్,కుంబార్ ఈరన్న,బోయ సిద్దప్ప,కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యా వ్యవస్థపై అధికారుల వింతదోరణి విరమించుకోవాలి

– బకాయిలు చెలి ంచండి లేదా ఉద్యమం తప్పదు

**నంద్యాల విద్య, నవంబరు 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జిల్లాలో విదా ్యవ్యవస్థలపై అధికారుల వింత దోరణి విరమించుకోవాలని కోట్లాది రూపాయల బకాయిలు వెంటనే చెల్లించాలని లేనిచో ఎన్నికల్లో మా సత్తా ఏమిటో చూపిస్తామని ఏపిటిఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామచంద్రారెడ్డి, శివయ్యలు పేర్కొన్నారు. ఆదివారం ఏపిటిఎఫ్ కార్యాలయంలో ఉపాధ్యాయులతో ప్రతే ్యక సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 3,4,5 తరగతులను ఉన్నత పాఠశాలలో విలీనం చేసి విద్యావ్యవస్థను నాశనం చేశారని విద్యా ఉపాధ్యాయ రంగంలో నెలకొన్న అనేక సమస్యలను పరిష్కరించకుండా కక్షసాధింపు దోరణితో ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆరోపించారు. పిఆర్‌సీ బకాయిలు, డిఏ బకాయిలు, సరెండర్ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. 12వ పిఆర్‌సి నియామకాన్ని స్వాగతిస్తున్నామని వెంటనే ఐఆర్ ప్రకటించి ఎన్నికల్లోపు పిఆర్సీ అమలుచేయాలని డిమాండ్ చేశారు. బోధనలో సాంకేతిక విధానాలు అనేక యాప్‌భారం కారణంగా ఉపాధ్యాయుల పనివత్తిడి పెరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు తగ్గిపోవడం ప్రభుత్వ విధానాలే కారణం అని అరోపించారు. చిన్న చిన్నతప్పులకు అధికారులు షోకాజ్‌నోటీసులు జారీచేయడం, సస్పెండ్ చేయడం తగదని ఇలా చేస్తే భవిష్యత్తులో ప్రభుత్వానికి ఇబ్బందులు తప్పవని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్లు భాస్కర్‌రెడ్డి వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హరినాథ్‌గౌడ్, శ్రీరాములు, మల్లికార్జున రాజశేఖర్, మల్లికార్జున భాస్కర్‌రావు, రఫీ, రామసుబ్బయ్య, సుబ్బారెడ్డి, రాంమోహన్‌రెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**కోవెలకుంట్ల,నవంబరు 26,ప్రభాతవార్త :** పట్టణంలో అంధ్రప్రదేశ్ ఉపాధ్యాయు సంఘం అధ్వర్యంలో ఘనంగా రాజ్యంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు ఇందులో బాగంగా స్థానిక ప్రభుత్వం పాఠశాల్లోమండల విద్యాశాఖ అదికారి వెంకటసుబ్బయ్య అంబేత్కరు చిత్రపటానికి పూలమాల వేసిన నివాల్లు అర్పించారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతూ విలువతో కూడిన విద్యను మరియు దేశభక్తిని విద్యార్థులకు అందించడానికి అంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం పని చేస్తుందని చెప్పారు.

## ఘనంగా రాజ్యాంగ ఆమోద దినోత్సవం

**కల్లూరు,నవంబరు 26,ప్రభాతవార్త :** కల్లూరు అర్బన్ ఇందిరమ్మ కట్ట దగ్గర ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు రాజ్యాంగ ఆమోద దినోత్సవం పాణ్యం ఎమ్మెల్యే,వైసిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి హాజరై ఘనంగా నిర్వహించారు. ఆదివారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయసాధన దిశగా జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన అందిస్తున్నారన్నారు. వైసిపి కేబినెట్‌లో దాదాపు 75శాతం బలహీన వర్గాల వారికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ప్రతి నామినేటెడ్ పదవుల్లో 50శాతం రిజర్వేషన్ మరియు కాంట్రాక్టుల్లో 50శాతం మహిళలకు 50శాతం ఇలా ప్రతి విషయంలో బడుగు,బలహీన వర్గాలకు అవకాశాలు కల్పిస్తూ దేశంలో ఇతర నాయకులకు ఆదర్శంగా పరిపాలన సాగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వైసిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ ఆశయాలకనుగుణంగా వైసీపీ ప్రభుత్వం

**నంద్యాల క్రైం, నవంబరు 25, ప్రభాతవార్త:** ప్రపంచంలో అత్యున్నత రాజ్యాంగాన్ని అందించిన రాజ్యాగ రూపకర్తల ఆశయాలకు అనుగుణంగా వైయస్ఆర్ ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాష పేర్కొన్నారు. ఆదివారం భారత రాజ్యాంగ దినోత ్సవం సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా, ఇసాక్‌బాష, మార్కెట్ యార్డు చైర ్మన్ మహేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర దృశ్యకళల డైరెక్టరు సునీత అమృతరాజు ఏపీఎస్పీడిసిఎల్ డైరెక్టరు డా.శశికళారెడ్డి, ఎంపీపీ శెట్టి ప్రభాకర్‌తో కలిసి డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతిఒక్కరికి స్వేచ్ఛా సమన్వయం అందించే ఉన్నత లక్ష్యాలతో రూపొందించిన రాజ్యాంగం మనదని కొనియాడారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పాంషావలి, వైసీపీ కౌన్సిలర్ మేస చంద్రశేఖర్, బసీద్, వైసీపీ నాయకులు అమృతరాజు, మాజీ కౌన్సిలర్ దీలిప్, ఎద్దు రవి, అంజి, మాజీ కౌన్సిలర్ జాకీర్, బాషా రవి, బాబు, ఏర్రన్న, కారు రవికుమార్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషిచేస్తాం

– వైసిపి మండల అధ్యక్షులు భీంరెడ్డి

**మంత్రాలయం,నవంబర్ 26,ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత,డా.బిఆర్ అంబేద్కర్ ఆశయానికి కృషి చేస్తామని వైసిపి మండల అధ్యక్షులు గుర్రెడ్డి భీంరెడ్డి అన్నారు.ఆదివారం భారత రాజ్యాంగ దినోత ్సవం సందర్భంగా మంత్రాలయంలోని అంబేద్కర్ విగ్రహానికి మండల ఇంఛార్జ్ విశ్వనాథ్‌రెడ్డితో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ 125వ జయంతిని పురస్కరించుకొని 2015లో కేంద్ర ప్రభుత్వం నవంబర్ 26ను రాజ్యాంగ దినోత ్సవంగా ప్రకటించిందన్నారు.ఏపిలో సిఎం జగన్,ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి పాలనలో కులమతాలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు.రాజకీయాల్లో కూడా కీలక పదవులను ఇచ్చినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గోరుకల్లు కృష్ణ,రాజు. అబ్రహం,దేవదాసు,ఆనందు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

**దేవనకొండ,నవంబరు 26,ప్రభాతవార్త**

మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అరుణ్‌కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకర్త బడుగు,బలహీన వర్గాల ఆరాధ్యదేవుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. అనంతరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థిని,విద్యార్థులు,మేధావులను ఆదర్శంగా తీసుకుని ఉన్నత చదువులు చదవాలని ఆకాంక్షించారు. పదవ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. అసెంబ్లీలో జరిగే సన్నివేశం నాటిక రూపంలో కళ్లకు కట్టినట్లు విద్యార్థులు ప్రదర్శించడంతో సర్పంచ్ అరుణ్‌కుమార్ విద్యార్థి,విద్యార్థులకు అధ్యాపక బృందాన్ని అభినందించారు.పంచాయతీ కార్యదర్శి తలారి రాముడు,సచివాలయ బృందం, వాలంటీర్లు,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి,రోశన్న,నబీ రసూల్,కృష్ణలు పాల్గొన్నారు.

## రాజ్యాంగమే దేశానికి పవిత్ర గ్రంధం

**మద్దికెర,నవంబరు 26,ప్రభాతవార్త :** రాజ్యాంగమే దేశానికి పవిత్ర గ్రంధం అని ఆపద్బాందవ సేవా సమితి అధ్యక్షుడు చొక్కి సునీల్‌కుమార్,కార్యదర్శి కడవల రవిలు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆపద్బాందవ సేవా సమితి ఆద్వర్యంలో స్థానిక బస్టాండ్ నుండి మెయిన్ బజార్ వరకు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ అవగాహన భారీ ర్యాలీ నిర్వహించి భారత రాజ్యాంగ పీఠిక మరియు మానవహారం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని ప్రతిఒక్కరు తెలుసుకోవాలని భారత రాజ్యాంగమే భారతీయుల పవిత్ర గ్రంధం అని అన్నారు. రాజ్యాంగాన్ని చదివి ప్రతిఒక్కరు భాధ్యతాయుతంగా నడుచుకోవాలని కుల,మతలబేధాలు లేకుండా అందరూ సమానమే అని రాజ్యాంగం చెప్పిన విషయం మనం పాటించాలని తెలిపారు. ఆపద్బాందవ సేవా సమితి సహాయ కార్యదర్శులు శ్రీకాంత్,రాజశేఖర్,పారా గణేష్,సిద్దు, యూటిఎఫ్ నాయకులు నాగరాజు,విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ మహామేధావి

– జెడ్పీటిసి పుల్యాల దివ్య

**పగిడ్యాల, నవంబరు 26,ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహామేధావనీ జెడ్పీటిసి పుల్యాల దివ్య, ఎంపిడిఓ బివి.రమణ,సర్పంచ్ పెరుమాల శేషన్నఅన్నారు. మండల అభివృద్ధి కార్యాలయంలోని సమావేశభవనంలో అదివారం రాజ్యాంగం పార్లమెంటుకు 1946 నవంబరు 26న అంబేద్కర్ సమర్పించినదినాన్ని పురష్కరించుకుని రాజ్యాంగం దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి, మహాత్మాగాంధీ చిత్రపాటానికి జెడ్పీటిసి పుల్యాల దివ్య,ఎంపిపి మండ్ల మల్లేశ్వ రి, సర్పంచ్ పెరుమాల శేషన్న, మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి, ఎంపిడిఓ బివి.రమణ, సూపరింటెండెంట్ నాగరాజు పూలమాలలు వేసి నివాళ్ళుఅర్పించారు. ఎంపిడిఓ బివి.రమణ మాట్లాడుతూ ప్రపంచమేధావుల్లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఒకరనీఅంతమేధస్సు వున్నందున ప్రపంచదేశాలలో అతిపెద్ద భారత రాజ్యాంగం రాశారనీ, అందులో కులమత తారతమ్యబేధంలేకుండా అన్నివర్గాలవారికి సమాన హక్కులు రాజ్యాంగంలో పొందపరిచిన ఘనత అంబేద్కర్‌కు దక్కుతుందన్నారు. ఎన్నిసమస్యలు ఎదురైనా పరిష్కారమార్గం రాజ్యాంగంలో పొందపరిచారనీ, ప్రపంచమొత్తం భారతదేశంవైపు చూస్తుందనీ అన్నారు. జెడ్పీటిసి పుల్యాల దివ్య, ఎంపిపి మండ్ల మల్లేశ్వరి మాట్లాడుతూ రాజ్యాంగంలో మహిళలకు విద్య,ఉద్యోగం,రాజకీయ రంగాలలో రిజర్వేషన్లు ఉన్నందువల్ల రాణించగలుగుతున్నామనీ ఇదంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందపరిచిన హక్కుమాత్రమే అన్నారు. సర్పంచ్ పెరుమాల శేషన్న మాట్లాడుతూ బిఆర్ అంబేద్కర్ చిన్ననాటి నుండి సమాజంలో అడుగడుగున అవమానాలకు అణివేతలకు గురికావడంవల్ల ఎంతో కష్ట పడి ఉన్నత విద్యను అభ్యషించి తనలాగ ఎవ్వరికూడా ఈలాంటి అవమాలకు గురికాకుండా అందరితో పాటు దళితులు, మహిళలు సమానంగా తలెత్తుకుని సగర్వంగాతిరగాలనీ రాజ్యాంగంలో సమానమైనహక్కులను పొందపరిచారనీ, అలాంటి మహామేధావిఅని ఆయన సేవలను కొనియాడారు. శ్రీశైలం నీటిముంపు నిరుద్యోగుల సంఘం మాజీ జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రపంచంలో ఏసమాజంలోగానీ, మతగ్రంథాలలోగానీ మహిళలకు సమానమైన హక్కులు ఇవ్వలేదనీ,మహిళలను రెండవ శ్రేణిపౌరులుగానేఅదేవిధంగా అణగారినివర్గాలనుకూడా చూడటం జరిగిందన్నారు. అయితే రాజ్యాంగంలో అందరికీ సమానమైన హక్కులను పొంపరిచి వారి తలరాతలను మార్చిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు.మాజీజెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ పంపంచ మేధావిఅన్నారు.అయన మన దేశంలో పుట్టడం రాజ్యాంగం రాయడం అందులో ఎంత క్లిష్టమైన సమస్యలకు పరిష్కారం మార్గం చూపించారన్నారు.దూరదృష్టికలిగిన వారు అంబేద్కర్ అనీ అయన మనకు ఎంతో గర్వకారణమనీ అయన సేవలను మాజీజెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి కొనియాడారు. ఈ కార్య క్రమంలో సూపరింటెండెంట్ నాగరాజు, పంచాయతీ కార్యదర్శి ఉపేంద్రారెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలు కొనసాగిద్దాం

**నందికొట్కూరు,నవంబర్ 26,ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ రచయిత డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని నాయకులు పిలుపు నిచ్చారు. ఆదివారం 74వ భారత రాజ్యాంగ దినోత్సవం సంధర్భంగా వైకాపా నాయకులు డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు, పలువురు మాట్లాడుతు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అడుగుజాడలో నడుద్దామని వారు కోరారు. కౌన్సిలర్లు మొల్ల జాకీర్‌హుశ్శేన్, ఉండవెల్లి ధర్మారెడ్డి, వైసిపి జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి డా.వనజ, కార్యవర్గ సభ్యులు షేక్ ఇనయాతుల్లా, డా.రాజు, పబ్బతి శివప్రసాద్, తమ్మడపల్లి విక్టర్, పెరుమాళ్ళ జాన్ తదితరులు పాల్గొన్నారు.

## మైపర్‌లో ఘనంగా కాన్స్టిట్యూషన్ డే వేడుకలు

**కర్నూలు విద్య, నవంబరు 26, ప్రభాతవార్త:**

కర్నూలు ఏ క్యాంపు నందు గల మైపర్ ఫార్మసీ కళాశాలలో ఘనంగా కాన్స్టిట్యూషన్ డే వేడుకలు మైపర్ ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, వకృత్వపు పోటీలు నిర్వహించడం జరిగింది. కళాశాల డైరెక్టరు డా.ఆదిమూలపు సతీష్ విద్యార్థులకు ట్యూషన్ యొక్క ప్రాధాన్యతను కాన్స్టిట్యూషన్ నుండి ప్రజలకు ఏ ఏ విధమైన లబ్ధిపొందుతున్నామన్నది క్లుప్తంగా తెలియజేశారు.ఈసందర ్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన కృషి రాజ్యాంగా నిర్మాణంలో గుర్తుచేసుకోవడం జరిగింది. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.జె.రవికుమార్‌రెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ కో-ఆర్డినేటర్, వైస్ ప్రిన్సిపాల్ డా. కాసర్ల సురేష్, ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆదోని చూపు కొత్త నాయకుల.. వై(కా)పా..?

**- తరాలు మారినా ఆదోని.. తలరాత మారదా..?**
**- నేడు కన్నా-నాడే మిన్నా..!**




**ఆదోని,నవంబరు 26,ప్రభాతవార్త**
దశాబ్దాలుగా వర్గం,రాజకీయం,సీట్లు కోసం వారసత్వ రాజకీయం తప్పితే పుట్టినగడ్డో లేక ఎన్నుకున్న ప్రజలపై మమకారం ఏ నాయకుడికి లేదనేది నేడు ఆదోని ప్రజల నానుడి నిజానికి స్థానిక నాయకులు ప్రతీసారి గెలవకముందు ఆదోనికి హామీలతో వరాల వర్షం కురిపించారు నేటికీ కురిపిస్తూనే ఉన్నారు. గెలిచి గద్దెనెక్కిన తరువాత ప్రభుత్వం అందించే బటన్ల పథకాల కార్యక్రమాలను చూపించి మీకు మా ప్రభుత్వంలో ఆ పథకం ఇచ్చాం. ఈ పథకం ఇచ్చాం అంటూ మభ్యపెడుతున్నారు తప్పితే ఆదోని నియోజకవర్గానికి ఏం చేశారు, ఏం తెచ్చారనేది పాలకులు,భజనపరులు ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఎన్నికల సమయంలో 2,3దశాబ్దాల క్రితం బిపియల్(రేషన్)కార్డులు ఉన్న ఆదోని నాయకులు నేడు ఆదోని నియోజకవర్గ అభివృద్ధి చిదంబరుడికి ఎరుక..?కొందరు మాత్రం తరాలు తరిగినా తరగనంత ఆర్థికంగా అభివృద్ధి చెందారనేది ఆదోనిలో వయసుమళ్లిన వ్యక్తులు బహిరంగ చర్చలు జరుపుకుంటున్నారు. నామినేషన్ వేసే రోజు ఆదోని నియోజకవర్గానికి రాతపూర్వకంగా రాసి ఇచ్చిన వాగ్దానాల పట్ల ఏ నాయకుడికైనా చిత్తశుద్ధి అనేది ఉంటే చట్టసభల్లో ఆదోని సమస్యల చిట్టాల గురించి ప్రభుత్వానికి తెలిసేలా గళమెత్తేవారు. నేడు సమస్యలను గాలికొదిలేసి భజనలు,సీటు కోసం తర్జనభర్జనలు తప్పితే అతిగతితప్పిన ఆదోని స్థితిగతుకుల గురించి మాట్లాడే నాయకులే కరువయ్యారనేది పదో తరగతి పాస్ అయిన పిల్లలను అడిగినా చెబుతున్నారు. ఈ తరుణంలో ఆదోని నియోజక(వర్గం) యువత,మేధావులు, విద్యావంతులు,ఆదోని అభివృద్ధి కోరుకునే వారు మారుతూ అందర్నీ మారుస్తూ తరాలు మారినా ఆదోని తలరాత మారదా..?నేడు కన్నా,నాడే మిన్న అని ప్రచారం చేస్తూ మా తాత,మా తండ్రి ఇంతవరకు పల్లకీలు మోసిన ఆదోని ప్రజల కాంక్ష,ఆకాంక్షలు నెరవేరలేదు. ఇక మేము పల్లకీలు మోయము కొత్తవారికి బలమైన ప్రాంతీయ పార్టీలలో అవకాశం వచ్చినా,రాకున్నా ఆదోని తలరాతను మార్చిచూపించి ఆదోని నియోజకవర్గానికి పూర్వవైభవం తీసుకొచ్చి అభివృద్ధికి ఆదోనిని నోచుకునేలా చేసి ఆదోని చూపు కొత్తవారి వై(కా)పు అనేలా మేధావులు ఎదురు చూస్తున్నారనేది బలంగా తెలుస్తుంది. ప్రస్తుత వైకాపా ప్రభుత్వం,ప్రతిపక్ష అధిష్టానాలు కూడా ఆదోని నాయకులపై సర్వేలు నిర్వహించడం కూడా పూర్తయిందని సర్వేలలో ఆదోని నాయకులపై ప్రజలు వ్యతిరేకం చూపించారనేది ఇరు ప్రాంతీయ పార్టీల ప్యాక్ టీం సర్వేల్లో వెల్లడైందనేది తెలుస్తుంది. అధిష్టానాలు ఈ ఎన్నికల్లో ఆదోనిలో కొత్తవారికి అవకాశం కల్పిస్తున్నారని ఆదోని నియోజకవర్గంలో ఆయా పార్టీలలో జోరుగా చర్చ జరుగుతుంది..? ఏదిఏమైనా ఆదోని రాత,తలరాతను ఎవరు మార్చగలరనేది ఎవరెవరు ఏప పార్టీలతో మంతనాలు జరుపుతూ టికెట్లపై ఆశాభావం వ్యక్తం చేస్తున్నారో..అధిష్టానాలు ఎవరెవరిపై మక్కువ చూపిస్తుందో ప్రభాతవార్తతో మరో కథనం ద్వారా తెలుసుకుందాం..!

**ఆదోని నియోజకవర్గం ఒకప్పుడు రెండో ముంబాయిగా పేరుగాంచి ఎన్నో రంగాలలో దేశస్థాయిలో వ్యాపారం,వాణిజ్య పరంగా ఉద్యోగులు,కార్మికులు, కర్షకులతో ఉపాధి కూలీలతో కలకలలాడుతూ ఉండేది. తరాల కిందే కొథారీ,రాయలసీమ,ఎంఐ ఇలా పెద్ద పెద్ద మిల్లులు,ఆయిల్ మిల్లులు,ప్రింటింగ్ ప్రెస్సింగ్ పరిశ్రమలతో వేలమంది జీవనోపాధి పొందుతూ ఆదోని నియోజకవర్గం నాడు అటు రెవెన్యూపరంగా ఇటు ఆర్థికంగా రెండో ముంబాయి అంటూ చుట్టూప్రక్కన పట్టణ,గ్రామీణ వాసులు ఉపాధి కోసం ఆదోని గడ్డమీద బ్రతకడానికి తరలివచ్చేవారు. కానీ గత రెండున్నర దశాబ్దాలుగా పాలించే పాలకులకు చిత్తశుద్ధి లేక కొత్త పరిశ్రమలు దేవుడెరుగా ఉన్న పరిశ్రమలన్నీ ఒక్కొక్కటిగా మూతబడి ఆదోని నియోజకవర్గం అంటేనే అభివృద్ధికి నోచుకోకుండా,కరువు మండలంగా మారి బ్రతకడానికి పక్క రాష్ట్రాలకు వెళ్లేలాచేసి పాలకులచేతకానితనానికి నిదర్శనంగా కనబడుతుందనేది నేడు ఆదోని ప్రజానీకం ఎరిగిన సత్యం.**

## శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న దేవదాయశాఖ కమీషనర్



**శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్26,ప్రభాతవార్త**
శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను ఆదివారం నాడు ఏపి దేవదాయశాఖ కమీషనర్ ఎస్.సత్యనారాయణ శ్రీశైల మల్లన్న దర్శనార్థమై ఆలయం వద్దకు చేరుకున్నారు.వారికి ఆలయ రాజగోపురం వద్ద సంప్రదాయబద్ధంగా ఆలయ ఈఓ పెద్దిరాజు, సహయ కార్యనిర్వహణాదికారి ఐ.ఎన్.వి.మోహన్,అర్చకస్వాములు సాదర స్వాగతం పలికారు.తదనంతరం వారు శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.

## దుర్గా భోగేశ్వరుడిని తాకిన భానుడి కిరణాలు

**గడివేముల, నవంబర్26, ప్రభాతవార్త;**



మండలంలోని గడగరేవుల గ్రామ సమీపాన గల దక్షిణకాశీగా పేరు పొందిన శ్రీ దుర్గా భోగేశ్వర ఆలయంలో ఆదివారంనాడు భానుడి కిరణాలు శ్రీ దుర్గా సమేత భోగేశ్వరుడిని తాకాయి. ఆలయ ప్రధాన అర్చకులు శ్యాంసుందర్‌శర్మ మాట్లాడుతూ ఆదివారం నుంచి దాదాపు పది రోజులు భానుడు(సూర్య) కిరణాలు శ్రీ దుర్గా భోగేశ్వరస్వామి మీద ప్రకాశిస్తాయని తెలిపారు. ఈ అద్భుతదృశ్యాన్ని చూడడానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తండోపతండాలుగా ఆలయానికి చేరుకుంటారన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన దేవదాయశాఖ కమీషనర్

**శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్26,ప్రభాతవార్త**
ఏపి దేవదాయశాఖ కమీషనర్ ఎస్.సత్యనారాయణ ఆదివారంనాడు శ్రీశైలంకు చేరుకున్నారు.తదుపరి ఆయన శ్రీశైలక్షేత్రంలోని పలు అబివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.తదుపరి వారు మాట్లడుతూ అమ్మవారి ఆలయప్రాంగణంలోని రుధిక గుండానికి తగు మరమ్మత్తులు చేసి,గుండాన్ని పునరుద్ధరించాలన్నారు.తరువాత ఆలయ పశ్చిమ వీధిలో నిర్మించబడుతున్న గ్యాలరి నిర్మాణాన్ని పరిశీలించారు.ముఖ్యంగా మఠాల ప్రాంగణాల చుట్టు పచ్చదనాన్ని అభివృద్ధి చేయాలన్నారు.భక్తులందరు దర్శించుకునేందుకు వీలుగా రహదారిని నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓ పెద్దిరాజు, రాష్ట్రదేవదాయశాఖ స్థపతి పరమేశ్వరప్ప,ఏసి వెంకటేశ్,ఏఈఓ మొహన్,ఇంజనీరింగ్ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## ముస్లీం మైనార్టీలను ఓటు బ్యాంకుగా వాడుకొని అన్యాయం చేసిన జగన్




**కర్నూలు న్యూసిటీ, నవంబరు 26, ప్రభాతవార్తః**
రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి 2019 ఎన్నికలకు ముందు పాదయాత్ర సందర్భంగా ముస్లీంలకు ఎనో న్వాగ్దాలు చేసి వారి ఓట్లను పొంది అధికారంలోకి వచ్చిన తరువాత తీరని అనా య్యం చేశారని టిడిపి ముస్లీం నాయకులు అరోపించారు. ఆదివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా టిడిపి అధ్యక్షులు బిటి నాయుడు అధ్యక్షతన కర్నూలు, నంద్యాల జిల్లాల ముస్లీం నాయకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు నంద్యాల పార్లమెంటు అధ్యక్షులు మల్లెల రాజశేఖర్‌తో టిడిపి పోల్యూట్ బ్యూరో సభ్యులు ఎన్ఎండి ఫరూక్, ఎంఏ షరీఫ్, రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు ముస్తాక్ అహమ్మద్, మాజీ ఎమ్మెల్యే షాజహాన్, రిటైర్డు ఎస్పీ షెక్షావలి, హసన్‌బాష, అబ్దుల్ వహిద్, అకేపోగు ప్రభాకర్ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. సదస్సులు పలువురు ముస్లీంలు హాజరయి ప్రస్తుతం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న ముస్లీం వ్యతిరేక విధానాలను విఫులంగా వివరించారు. రానున్న ఎన్నికల్లో ముస్లీంలను వాడుబ్యాంకుగా వాడుకొని ముస్లీంలకు ద్రోహం చేసిన వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికి బుద్ధి చెప్పాలన్నారు. సమావేశానికి హాజి షేక్ మస్తాన్‌బాష, ఎస్‌కె బషీర్, అల్తాఫ్, ఇంతియాజ్, షేక్ ఫిరోజ్, ఎండి ఇబ్రహిం, ఎస్ అబ్బాస్, జహింగీర్, అలిఖాన్, కర్నూలు, నంద్యాల పార్లమెంటు జిల్లాల నుండి అధిక సంఖ్యలో ముస్లీం నాయకులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ స్ఫూర్తితో సేవలందించాలి - జిల్లా కలెక్టర్



**కర్నూలు, నవంబర్ 26, ప్రభాతవార్త :**
రాజ్యాంగ స్ఫూర్తితో అధికారులు బాధ్యతతో ప్రజలకు సేవలందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పేర్కొన్నారు. ఆదివారం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాజ్యాంగ రూపకర్త డా.బిఆర్. అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన, డిఆర్ఓ మధుసూదన రావు , జిల్లా అధికారులు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టర్ రాజ్యాంగం పీఠికను అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎంతోమంది మహానుభావులు దశాబ్దాల తరబడి చేసిన త్యాగాల ఫలితంగా దేశానికి స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు లభించాయన్నారు. ఆ స్వేచ్ఛను బాధ్యతయుతంగా వినియోగించుకునేలా మేధావులు ప్రపంచ దేశాలలో ఉండే మంచిని తీసుకుని ఒక గొప్ప రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. ఈ రాజ్యాంగం ద్వారా దేశాభివృద్ధికి దిశా నిర్దేశం చేశారన్నారు. ఏ స్ఫూర్తితో రాజ్యాంగం లిఖించబడిందో, ఆ స్ఫూర్తికి తగ్గట్టుగా మనం పని చేస్తున్నామా లేదా అని ప్రతి రోజు ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరుడు మీద ఉంటుందని, ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగుల మీద ఆ బాధ్యత ఇంకా ఎక్కువగా ఉంటుందని కలెక్టర్ వివరించారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజా సేవకులని, ప్రజా సేవకులు ఏ విధంగా ఉండాలో కొన్ని ఆదర్శాలు ఉంటాయని, వాటికనుగుణంగా పనిచేస్తున్నామా లేదా అని చూసుకోవాలన్నారు. మహాత్మా గాంధీ చెప్పినట్లు సమాజంలో అట్టడుగున ఉన్న వ్యక్తిలో వ్యవస్థ నా కోసం పని చేస్తోందని, నన్ను కష్టాల నుండి బయటికి తీసుకుని వస్తుందన్న ఆశ, నమ్మకం కలిగిస్తున్నామా లేదా అని ప్రతి రోజూ ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విధి నిర్వహణలో ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా, వాటిని అధిగమించి రాజ్యాంగానికి కట్టుబడి పనిచేయాలని, తద్వారా మన వ్యక్తిత్వాన్ని, ఆత్మ గౌరవాన్ని కాపాడుకోవాలని సూచించారు.. డిఆర్ఓ మధుసూదన రావు మాట్లాడుతూ మనకు స్వాతంత్రం వచ్చిన సమయం నాటికి ఇంకా రాజ్యాంగం ఏర్పాటు చేసుకోలేదని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటై సుమారు 2 సంవత్సరాల 11 నెలలు వివిధ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి మన సమాజానికి, మన దేశానికి అవసరమైనటువంటి రాజ్యాంగాన్ని రాయడం జరిగిందన్నారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే ఎంతో ప్రాముఖ్యత కలిగిఉందని, అందుకే ప్రతి సంవత్సరం నవంబర్ 26న మన దేశంలో రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శాశ్వతంగా తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం

**నియోజకవర్గంలో అభివృద్ధి చేసి చూపించాం : ఆర్థికశాఖ మంత్రి బుగ్గన**



**ప్యాపిలి నవంబరు26 ప్రభాతవార్త:**
డోన్ నియోజకవర్గంలోని గ్రామాలలో అభివృద్ధి పనులు చేసి అభివృద్ధి అంటే ఇది అనే రీతిలో చేసి చూపించామని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. మండలంలోని గుడిపాడు గ్రామంలో 6.7కోట్ల రూపాయల నిధులతో నిర్మించిన రోడ్డును ఆదివారం ప్రారంభించిన బుగ్గన పాదయా త్ర చేశారు. అదే విధంగా 21లక్షలతో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లీనిక్‌ను మంత్రి ప్రారంభించారు. గుడిపాడు నుండి పదికిలోమీటర్లు పాదయాత్ర చేస్తూ రోడ్డును పరిశీలిస్తూ పోలాలల్లోని కూలీలను పలకరిస్తూ ప్యాపిలికి చేరుకుని కార్యకర్తల సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని మారుమూల గ్రామాలలోను మౌలిక సదుపాయాలను కల్పించామని స్పష్టం చేశారు. ప్యాపిలి ప్రజలకు తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామన్నారు. ఇంటింటికి కోళాయిలు వేసి నీటిని సరఫరా చేస్తామని ప్రకటించారు. గోరుకల్లు నుండి తాగునీటి పథకం పనులు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నాయని హెచ్ఆర్.పల్లి ప్రజలకు వివరించారు. ఆసుపత్రులలో ప్రభుత్వం అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నదని, ప్రజలకు సేవలను అందించడంలో నిరంతరం సిబ్బంది శ్రమించాలని సూచించారు. కార్యకర్తలకు అండగా నిలుస్తామని, ఎటువంటి సమస్యలు వచ్చినా ముందుండి పరిష్కరిస్తామని ప్రకటించారు. రానున్న ఎన్నికలలో ప్రజల కోసం కష్టపడి పని చేస్తున్న జగన్మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్యాపిలిలోని ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్ లో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపిఐఐసి డైరెక్టరు బోరెడ్డి పుల్లారెడ్డి, జడ్పిటిసి బోరెడ్డి శ్రీరామ్‌రెడ్డి, మండల వైకాపా నాయకులు బోర్రా మల్లికార్జునరెడ్డి, వ్యవసాయ సలహ మండలి చైర్మన్ మెట్టుపల్లె వెంకటేశ్వర్‌రెడ్డి, నేరెడుచర్ల చంద్రశేఖర్‌రెడ్డి, గుడిపాడు సర్పంచ్ శ్రీనివాసులు, ఎమ్పీటిసి వెంకటరామిరరెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ రాజా నారాయణమూరిత్ర, పోదోడ్డి క్రిష్ణమూర్తి, నేరెడుజర్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గోన్నారు.

## వైకాపా పాలనలో బీసీలకు రక్షణ లేదు - మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి




**బనగానపల్లెరూరల్, నవంబర్26, ప్రభాతవార్త:**
వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి బీసీ కులాల వారి పై దాడులు,దౌర్జన్యాలు అధికమయ్యాని వారికి రక్షణ లేకుండా పోయిందని బనగానపల్లె మాజీ ఎమ్మెలే య్ బీసీ జనార్ధన్‌రెడ్డి ఆరోపించారు.అలాగే ఈ వైసీపీ ప్రభుత్వం నాలుగున్నర సంవత్సరాల పాలనలో 75 మంది బీసీ నేతలు హత్యలకు గురయ్యారని అంతే కాకుండా 5వేల మంది బీసీల పై దాడులు జరిగాయని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆదివారం పట్టణంలోని స్థానిక టీడీపీ కార్యాలయం నందు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నా బీసీలు నా బీసీలంటూ బీసీల వెన్ను విరుస్తున్నారని ఆరోపించారు.అదే విధంగా ఈ వైకాపా నాయకుల చేతిలో బీసీలు హత్యలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ మేరకు కొలిమిగుండ్ల మండలం చింతలాయిపల్లె గ్రామానికి చెందిన వడ్డె సుబ్బారావు అనే వడ్డెర సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని అతి కిరాతకంగా హత్య చేశారన్నారు.అదే విధంగా బనగానపల్లె మండలం చిన్నరాజుపాలెం గ్రామానికి చెందిన ఉమ్మడి దస్తగిరి,ఉమ్మడి గుర్రమ్మల పై వైకాపా నాయకులు దాడి చేయడమేకాక తిరిగి వారి పై అక్రమ కేసులు బనాయించారని దీంతో విచారణకు పిలిచిన ఎస్ఐ వైకాపా తొత్తుగా మారి ఉమ్మడి గుర్రమ్మను అసభ్యపదజాలంతో దూషించడం జరిగిందన్నారు.దీన్ని భరించలేని ఉమ్మడి దస్తగిరి,ఉమ్మడి గుర్రమ్మ ఇద్దరు పోలీస్‌స్టేషన్‌లోనే పురుగుల మందు సేవించడంతో దస్తగిరి అక్కడిక్కడే మృతి చెందారని ఆరోపించారు. అలాగే అవుకు మండలం వేములపాడు గ్రామానికి చెందిన బోయిన గుర్రప్ప,బోయిన ప్రభాకర్,పసుపల్ల శ్రీనివాసులు,పసుపల్ల వేణు,గద్దె మధుశేఖర్,పోతుగంటి నరసింహులు, చిన్నహుస్సేన్,బోయిన కృష్ణుడు, బనగానపల్లె మండలం పెద్దరాజుపాలెం గ్రామానికి చెందిన చెన్నబోయిన సుబ్బరాయుడు,చెన్నబోయిన మద్దిలేటిస్వామి,చెన్నబోయిన మౌలాలి, చెన్నబోయిన పుల్లమ్మ,చిన్నరాజుపాలెం గ్రామానికి చెందిన పోతుగంటి గోవింద్,నీరుకట్టి రామాంజనేయులు,పోతుగంటి కృష్ణలు వంటి బీసీ సామాజిక వర్గానికి చెందిన వారి పై అక్రమ కేసులను బనాయించి చిత్రవధకు గురిచేస్తున్న రాక్షస ప్రభుత్వం ఈ వైకాపా జగన్ ప్రభుత్వమని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు.ఇంతేకాక దాదాపు రూ.76వేల కోట్ల బీసీ సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లించారని,ఆదరణ లాంటి 30కి పై బీసీ సంక్షేమ పథకాలు ఈ వైకాపా ప్రభుత్వం రద్దు చేసిందన్నారు.అదే విధంగా బీసీ రిజర్వేషన్లను 34శాతం నుంచి 24 శాతానికి తగ్గించిన ఘనత ఈ సైకో ముఖ్యమంత్రి జగన్‌కు దక్కిందన్నారు.అంతేకాకుండా బీసీలకు 16800 రాజ్యాంగబద్ధ పదవులను దూరం చేశారన్నారు.అలాగే రాష్ట్రంలో 14లక్షల ఎకరాల అసైన్డ్ భూములను కబ్జా చేస్తున్నారన్నారు. అందులో అత్యధిక భాగం బీసీలవేనన్నారు. 70వేలకు పైగా బీసీ బ్లాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయలేదన్నారు.అలాగే 13 బీసీ భవనాలు,1187 బీసీ కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలను నిలిపివేయడం జరిగిందన్నారు.ఈ నాలుగున్నర సంవత్సరాల సైకో పాలనలో 75 మంది బీసీ నేతలు హత్యలకు గురికావడమే కాకుండా 5వేల మంది బీసీల పై దాడులు జరిగాయని ఇది బీసీల ప్రభుత్వమా, బీసీలను అంతమొందించే ప్రభుత్వమా అంటూ మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి విరుచుకుపడ్డారు. ఈ వైకాపా ప్రభుత్వం తక్షణమే బీసీల పై బనాయించిన అక్రమ కేసులను ఎత్తివేయాలని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడి డిమాండ్ చేశారు.టీడీపీ అధికారంలోకి రాగానే బీసీల భద్రత కోసం రక్షణ చట్టం తీసుకువస్తుందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తేదేపా బీసీ నాయకులు పాల్గొన్నారు.

## జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం రద్దు

**నంద్యాల, నవంబరు 26, ప్రభాతవార్త ప్రతినిధిః** ఈనెల 27న నిర్వహించాల్సిన జగనన్నకు చెబుదాం స ్పందన కార్యక్రమం రద్దుచేస్తున్నట్లు జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నంద్యాల పట్టణం కలెక్టరేట్‌లోని వైయస్ఆర్ సెంటనరీ హాలులో ప్రజల నుంచి స్వీకరించే స్పందన కార్య క్రమం అనివార్య కారణాల వల్ల రద్దు అయిందని కలెక్టరు పేర్కొన్నారు. జిల్లా కేంద్రం మినహా అన్ని మండల, నియోజకవర్గ, డివిజన్‌స్థాయి యదాథదంగా జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత

**-డిఆర్వో పుల్లయ్య**



**నంద్యాల, నవంబరు 26, ప్రభాతవార్త ప్రతినిధిః** రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత అని ఇందుకు ప్రతి భారతీయుడు తనవంతు కృషిచేయాలని డిఆర్వో పుల్లయ్య పేర్కొన్నారు. ఆదివారం కలెక్టరేట్‌లోని విడియోకాన్ఫరెన్స్‌లో 74వ రాజ్యాంగ దినోత ్సవాన్ని పురస్కరించుకొని భారత రత్న బాబా సాహేబ్ అంబేద్కర్ చిత్రపటానికి డిఆర్వో,ఇతర జిల్లా ఉన్నతాధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా డిఆర్వో మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి భారతీయుడు కృషిచేయాలన్నారు. అన్నివర్గాల ప్రజలు సంక్షేమం,అభివృద్ధి అభ్యున్నతి కాంక్షించి రచించిన రాజ్యాంగ గ్రంధాన్ని 26 నవంబరు 1949న జాతికి అంకితం చేసి రాజ్యాంగ నిర్మాతగా ప్రపంచ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారన ్న విషయాన్ని మనం స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. త్యాగం, కృషి, పట్టుదల, నిబద్ధత, చిత్తశుద్ధి, క్రమశిక్షణ అకుంఠితదీక్షాదక్షతలకు రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ నిలువేత్తు నిదర్శనం అన్నారు. అనంతరం జిల్లా రెవిన్యూ అధికారి భారత రాజ్యాంగ ప్రస్తావన చదివి వినిపిస్తు అందరిచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్య క్రమంలో సిపిఓ జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా ఉద్యానశాఖాధికారి, పశుసంవర్ధకశాఖ అధికారి కలెక్టరేట్ ఏఓ, సెక్షన్ సూపరింటెండెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమఠంలో భక్తుల రద్దీ

**- భక్తులతో శ్రీమఠం పరిసరాలు కిటకిట**

**మంత్రాలయం,నవంబర్ 26,ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో ఆదివారం భక్తుల రద్దీ కొనసాగింది.సెలవు రోజు కావడంతో వందల సంఖ్యలో శ్రీ రాఘవేంద్రస్వామిని దర్శించుకోవడానికి భక్తులు మంత్రాలయం విచ్చేశారు.శ్రీమఠం పరిసరాలు,పరిమళ ప్రసాద కౌంటర్‌లు,దర్శనం క్యూలైన్‌లు,తుంగభద్ర నదీతర ప్రాంతాలు,అన్నపూర్ణ భోజనశాల తదితర ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడాయి.ఏపినుండే కాక తెలంగాణ,కర్ణాటక,మహారాష్ట్ర,తమిళనాడు తదితర రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.తరలివచ్చిన భక్తులను పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు ఫల,పుష్ప,మంత్రాక్షితలిచ్చి ఆశీర్వదించారు.

## ప్రపంచ దేశాలకు ఆదర్శం భారత రాజ్యాంగం

**- మంత్రి జయరాం సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి**



**ఆలూరు,నవంబరు 26,ప్రభాతవార్త :** ప్రపంచ దేశాలకు ఆదర్శం భారత రాజ్యాంగం అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి అన్నారు. ఆదివారం ఆలూరు పట్టణంలో నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో గుమ్మనూరు నారాయణస్వామి పాల్గొని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ప్రజలందరికి భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నిర్దేశకత్వంలో 1949లో ఇదేరోజున రాజ్యాంగం సిద్ధమైందన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులతో పాటు విధులను కూడా అనుసరిస్తూ జీవించడం మన భాద్యతగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వినర్ వీరేష్,పలువురు దళిత సంఘాల నాయకులు తదితరులున్నారు.

## టిడిపి కార్యకర్తను పరామర్శించిన తిక్కారెడ్డి



**మంత్రాలయం,నవంబర్ 26,ప్రభాతవార్త:** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయం పట్టణానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు అశోక్‌రెడ్డి కుమారుడు సురేష్ కుమార్ రెడ్డి శనివారం రాయచూరు పట ్టణం నుండి మంత్రాలయానికి తన కారులో వస్తూ కర్ణాటక తుంగభద్ర గ్రామ సమీపంలో కారును లారీ ఢీకొనడంతో సురేష్ కుమార్‌రెడ్డి గాయాల పాలయ్యాడు.సమాచారం తెలుసుకున్న టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి ఆదివారం అశోక్‌రెడ్డి ఇంటికి వెళ్ళి గాయపడ్డ కుమారుడిని పరామర్శించాడు.ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు.గాయాల బారినుండి త్వరగా కోలుకొని తమ సేవలను పార్టీకి అందించాలని కోరారు.టిడిపి పార్టీ మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.వీరివెంట టిడిపి మండల కన్వీనర్ పన్నగ వెంకటేష్,మీడియా కో-ఆర్డినేటర్ విజయరామిరెడ్డి,వట్టెప్ప నరసింహులు,శివ తదితరులు ఉన్నారు.

## జ్వాలా తోరణం .. సకల పాపాహరణం ..!

**- వైభవంగా కార్తీక పౌర్ణిమ వేడుకలు ..- భక్తులతో కిటకిటలాడిన శైవక్షేత్రాలు ..**





**కొలిమిగుండ్ల, నవంబరు 26, ప్రభాతవార్త**
కార్తీకమాసంలో ఆది దేవుడైన శివుడిముందు కార్తీక దీపం వెలిగిస్తే పాపావిమోచనం కలిగి, శుభాలు కలుగుతాయని పురాణాలు ఘోషిస్తున్నాయి. అందునా కార్తీక మాసం పౌర్ణిమ కావడంతో ఆదివారం మండలంలోని వివిధ శైవక్షేత్రాలు భక్తులతో కిటికిటలాడాయి. కాగా కార్తీక పౌర్ణిమ రోజు జ్వాలా తోరణం దర్శనంతో సకల పాపాహరణం జరుగుతుందని ప్రముఖ వేదపండితులు అలూరు నరసింహప్రసాద్, రాఘవేంద్రప్రసాద్ పెర్కొన్నారు. ఆదివారం రాత్రి మండలకేంద్రమైన కొలిమిగుండ్లలో కార్తీక పౌర్ణిమ పురష్కరించుకొని స్థానిక లలితాసుందరేశ్వరస్వామి అలయం వద్ద జ్వాలాతోరణం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. కొలిమిగుండ్ల ఎస్ఐ రమేష్‌రెడ్డి, పేరం సత్యనారాయణరెడ్డి, వైసీపీ యువనేత పేరం నందకిశోర్‌రెడ్డి, హోండా షోరూం అధినేత రవికుమార్ గౌడు తదితరులు పాల్గొని అత్యంత భక్తి శ్రద్ధలతో జ్వాలాతోరణాన్ని వెలిగించారు. ఈ వేడుకను చూడటానికి భక్తులు పెద్ద ఎత్తున అలయం వద్దకు చేరుకొని తిలకించారు. అనంతరం స్వామివారికి ఊంజలసేవ నిర్వహించి, స్వామివారి ఉత్సవ మూర్తులను గ్రామ పురవీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో మహిళలు పెద్ద ఎత్తున కార్తీక దీపాలు వెలిగించారు. అంతకుముందు ఆలయ ప్రధాన అర్చకులు నరసింహప్రాద్ ఆధ్వర్యంలో లలితాసుందేశ్వరస్వామి, వినాయకుడు, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశేష పుష్పాలంకరణ భక్తులను ఆకట్టుకుంది. మరోవైపు కార్తీక పౌర్ణిమ పురస్కరించుకొని మండలంలోని ప్రధాన ఆలయాలైన నేలబిలం మల్లేశ్వరస్వామి, గుండుమల్లేశ్వరస్వామి, గుండం అంజనేయస్వామి, బెలుం సిద్ధ రామేశ్వరస్వామి ఆలయాల్లో భక్తులు పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. అంకిరెడ్డిపల్లె గ్రామంలోని శివాలయంలో మహిళలు పెద్ద ఎత్తున కార్తీక దీపాలు వెలిగించారు.

## జింకపిల్లను అధికారులకు అప్పగించిన నడిపి రంగన్న



**పత్తికొండ,నవంబరు 26,ప్రభాతవార్త :** మండల పరిధిలోని హోసూరు గ్రామ సమీపంలో హమాలీ నడిపి రంగన్నకు ఆదివారం జింకపిల్ల దొరకడంతో ఫారెస్టు అధికారులకు అప్పగించాడు. హోసూరు గ్రామ సమీపంలోని పొలాల్లో కుక్కలు తల్లిజింకను వెంబడించడంతో పిల్లలను వదిలి పరుగుపెట్టింది. తన పొలంలోని పంటకు నీరు కడుతున్న నడిపి రంగన్న దీనిని గమనించి పిల్లజింకను కుక్కలు పట్టక ముందే రక్షించి విలేకర్లకు సమాచారం అందించారు. విలేకర్లు ఫారెస్టు ఆఫీసర్‌కు ఫోన్ చేయగా ఫారెస్ట్ కర్నూలులో ఉండడంతో ఔట్‌సోర్సింగ్ పని చేస్తున్న ప్రైవేటు ఉద్యోగికి జింక పిల్లను అప్పజెప్పారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వారు ఆ జింకపిల్లను ఫారెస్టు అడవిలోకి వదిలేశారు.